సంపుటి: 1 | సంచిక: 236 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in ఆదివారం, 26 మార్చి 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

మా వద్ద డబ్బులు లేవు

ఎన్నికల నిర్వహణపై పాక్ మంత్రి ఖ్వాజా ఆసిఫ్

ఇస్లామాబాద్ మార్చి 25 (యదార్థవాది) ఎన్నికలు నిర్వహించేందుకు తమదేశ ఆర్థిక శాఖ వద్ద డబ్బులు లేవని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మీడియా సమావేశంలో ఖ్వాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ పంజాబ్‌లో జరగాల్సిన ప్రాంతీయ ఎన్నికలను వాయిదా వేయాలన్న ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఖ్వాజా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దేశంలో తాత్కాలిక ప్రభుత్వాలు అధ్వాన్నంగా ఉన్నాయని పేర్కొంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. దీన్ని ఇమ్రాన్ ఖాన్ పార్టీ వ్యతిరేకించింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో అసెంబ్లీని జనవరిలోనే రద్దు అయ్యింది. మార్చి 14 అసెంబ్లీని రద్దు చేసిన 90 రోజుల్లోనే రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించాలని పాకిస్తాన్ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో భాగంగా పంజాబ్‌లో ప్రావిన్షియల్, పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మేలో ఎన్నికలు జరగాల్సి ఉంది. తాజాగా ఎన్నికల సంఘం ఆర్థిక శాఖకు లేఖ రాయడం వివాదాస్పదంగా మారింది. దీంతో పాక్ ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించేందుకు డబ్బులు లేవని, ప్రస్తుతం ఎన్నికలు జరగడం పాక్‌లోనే సీఎంఎల్ఎన్ ప్రభుత్వానికి ఇష్టంలేదని ప్రకటించడంతో ఇమ్రాన్ ఖాన్‌కు పెద్ద దెబ్బగా భావిస్తున్నారు.

అదానీ కోసమే మోడీ

వారి బంధంపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటా: రాహుల్

న్యూ ఢిల్లీ మార్చి 25 (యదార్థవాది) అదానీ షెల్ కంపెనీలపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అలాగే ప్రజల కోసం బ్రతికిన వెళ్లడానికి కూడా వెనకాడనని అన్నారు. అదానీ వ్యవహారాన్ని తాను ప్రశ్నిస్తూనే ఉంటానని రాహుల్ గాంధీ చెప్పారు. అయ్యర్ వేటు నేనేనా బ్లైర్ వేసినా కొట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. అదానీ ఇష్యూను డైవర్ట్ చేయడానికే తనపై అయ్యర్ వేటు వేశారని చెప్పారు. అయ్యర్ వేటు తర్వాత తొలిసారిగా మీడియా ముందుకు వచ్చిన ఆయన, అదానీ కంపెనీల్లో ఎవరు పెట్టుబడి పెట్టారో చెప్పాలన్నారు. అదానీ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన షెల్ కంపెనీలు డిఫెన్స్ సెక్టార్‌తో నుండిపడి ఉన్నాయి. ఒక మైనా తాలీయుడికి కూడా ఈ పెట్టుబడులతో లింక్ ఉంది. అయితే ఆ పెట్టుబడుల వివరాలేంటో చెప్పాలని అడిగాను. ప్రజల్లోనే ఉంటాను, భారత్ జోడో యాత్రలో ప్రజల్లోనే నేనాను. నేను భారత దేశ ప్రజాస్వామ్యం కోసం పోరాడాను. పోరాడుతూనే ఉంటానని ప్రకటించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వ్యక్తిని అయితే నాకు మళ్లాడే అవకాశం లేకుండా ఎందుకు చేస్తున్నారు? భారత ప్రజల ప్రజాస్వామిక గొంతు విని పించేందుకు, కాపాడేందుకు నేనిక్కడ ఉన్నాను. నేను దేనికీ భయ పడనని రాహుల్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు ఇదివరకటిలా మీడియా సంస్థల నుంచి లభించిన మద్దతు ఇప్పుడు లేదు. ఇది ఓటీపీల వ్యవహారం కాదు. ఇది మోదీ అదానీల సంబంధానికి సంబంధించిన వ్యవహారం. దాన్నుంచి దృష్టి మళ్లించడం కోసం ఏదేశాల్లో నా వ్యాఖ్యాల గురించి మాట్లాడతారని, అవన్నీ అంశాన్ని తీసుకొస్తారని మండిపడ్డారు. ఇప్పుడు ఓటీపీ అంటున్నారు. నేను ఏజెం మాట్లాడతాను. మాట్లాడుతూనే ఉంటాను. నాపై అయ్యర్ వేటు వేసినా, బ్లైర్ పెట్టినా నాకు పెద్ద లేదా ఏమీలేదని రాహుల్ స్పష్టం చేశారు. అయ్యర్‌లు లాంటివి నన్ను ఏమి చేయలేవు, ఇలాంటి వాటిని నేను లక్ష్యం చేయను. నా పోరాటాన్ని యధావిధిగా కొనసాగిస్తాను. మోదీని ప్రశ్నిస్తూనే ఉంటాను. ఇది ఓటీపీ వ్యవహారం కాదు...

మిగతా 2లో..

అదానీ కంపెనీల్లో పెట్టుబడులకు డిఫెన్స్ సెక్టార్‌తో లింకులు

షెల్ కంపెనీలకు కోట్లాది రూపాయలు ఎలా వచ్చాయి

చైనా కంపెనీలు ఎలా పెట్టుబడులు పెట్టగలిగాయి

విపక్షాలకు మీడియా మద్దతు కరువు

అనర్హత వేటు తర్వాత తొలిసారి మీడియాతో మట్లాడిన రాహుల్ గాంధీ



ప్రజల గొంతుకను అణిచివేయడం సాధ్యం కాదు..

- రాహుల్ ప్రశ్నలను ప్రజలు ప్రశ్నిస్తుంటారు
- ప్రియాంక ట్వీట్

మా ఉద్యోగాలు మాక్కావాలి

- బీజేపీ నిరుద్యోగ మహాధర్నా
- ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి
- బజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

2 లో..

బండికి మరోసారి సిట్ నోటీసులు

2 లో..

కర్ణాటకలో 124 మంది కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

2 లో..

ఎల్బీనగర్ చౌరస్తాకు శ్రీకాంతాచారి పేరు

రెండో ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్ మార్చి 25 (యదార్థవాది) తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి పేరును ఎల్బీ నగర్ చౌరస్తా కు నామకరణం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అలాగే ఎల్బీనగర్‌లో ప్రారంభించిన మరొక ఫ్లై ఓవర్‌కు మాల్ మైసమ్మ అని నామకరణం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రెండు, మూడు రోజుల్లోగా జారీ చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఎల్బీ నగర్ ఎల్‌హెచ్ఎస్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఎల్బీఎల్‌కి

మిగతా 2లో..

మా పాలనలో లంచాలు లేవు..

- దేశంలోనే రోల్‌మోడల్‌గా పాడుపు సంఘాలు
- మూడో విడతలో భాగంగా రూ.6,419.89 కోట్లు విడుదల
- రెండులూరు సభలో బటన్ నొక్కిన సీఎం జగన్

ఏలూరు,మార్చి 25 (యదార్థవాది) తమది మహిళా పక్షపాతి ప్రభుత్వమని సీఎం జగన్ అన్నారు. అలాగే రాష్ట్రంలోని పాడుపు సంఘాలు దేశంలోనే రోల్‌మోడల్‌గా నిలిచాయని ప్రశంసలు కురిపించారు. 'వైఎస్సార్ ఆసరా మూడో విడతలో భాగంగా రూ.6,419.89 కోట్లు నేడుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి జమ అవుతాయి. ఈ పథకంలో ఎక్కడా లంచాలు ఉండవు, వివక్ష ఉండదు. ఈ మొత్తాన్ని ఎలా ఖర్చుచేసుకోవాలన్నదీ మీ అభీమతానికే విడిచి పెట్టాను. న్యాయం ఉపాధి పొందాలనుకుంటే ప్రభుత్వం పరంగా అండదండలు ఉంటాయి. అక్కరాల రూ.19,178 కోట్లు ఒక్క ఆసరా కార్యక్రమం కింద ఇచ్చాం. మహిళలకు తోడ్పాటు ఇస్తూ, సలహాలు ఇస్తూ అన్నగా ప్రభుత్వం నిలబడుతుంది. అక్కా చెల్లెమ్మలకు అర్థిక స్వాతంత్ర్యం కల్పించేందుకు సీఎం జగన్ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పథకం 'వైఎస్సార్ ఆసరా'. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే వేల కోట్ల రూపాయల్ని మహిళల ఖాతాల్లోకి జమ చేసిన జగన్ సర్కార్ మూడో విడత నిధులు విడుదల చేసింది. ఏలూరు జిల్లా రెండులూరులో జరిగిన బహిరంగ కార్యక్రమంలో బటన్ నొక్కి రూ.6,419.89 కోట్లను నేడుగా

మిగతా 2లో..



కరోనాతో ఒక్కరోజే ఆరుగురు మృతి

- కొత్తగా 1,590 కేసులు నమోదు
- దేశంలో మొత్తం కేసుల సంఖ్య 8,601
- అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన

2 లో..

మొదటిపేజీ తరువాయి..

మహిళ భాగ్యశ్రీకి జమ చేశారు. అనంతరం మాట్లాడిన జగన్.. సున్నా వడ్డీ ద్వారా అనేక కార్యక్రమాలను ప్రోడీకరించామన్నారు. ఈ నిధులతో 9 లక్షల మందికిపైగా నా అక్క చెల్లెమ్మ లు రకరకాల వ్యాపారాలు చేసుకుంటున్నారు. దా. 4355 కోట్లను బ్యాంకుల ద్వారా వారికి అనుసంధానం చేశాం. తద్వారా వారి కుటుంబాలకు వారు అండగా నిలబడుతున్నారు. గతంలో పొదుపు సంఘాలకు సంబంధించిన సగటున వారికి వచ్చే బ్యాంకుల రుణాలు రూ.14వేల లోపు ఉండగా, ఇవాళ బ్యాంకులద్వారా ఏటా రూ.30 వేల కోట్లు సగటున అందుతున్నాయి. 99.55 శాతం రుణాలను పొదుపు సంఘాలు చెల్లిస్తున్నాయి. తద్వారా దేశానికి రోల్‌మోడల్‌గా ఏపీ పొదుపు సంఘాలు నిలుస్తున్నాయి. బ్యాంకులతో మాట్లాడి వడ్డీ తాళాలను తగ్గించాం. ఇంకా తగ్గించేలా బ్యాంకర్లమీద ఒత్తిడి తీసుకువస్తున్నాం. చంద్రబాబు వల్ల చెల్లెమ్మ లు ఇదంతా చేశారు. మహిళా సశక్తీకరణ ప్రభుత్వం మనది అని అన్నారు. ఈ 45 నెలల కాలంలో మీ జగనన్న ప్రభుత్వం, మీ తమ్ముడి ప్రభుత్వం? మహిళా సశక్తీకరణ ప్రభుత్వంగా అడుగులు ముందుకేసింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకూ రూ.2,25,330.76 కోట్లు అక్క చెల్లెమ్మలకు ఇచ్చాం. మీకో విషయం చెప్పాలి. మీ అక్క చెల్లెమ్మలు తమ అన్నకు రక్షా బంధనం కట్టిన ప్రభుత్వం మనది. ప్రతి రాఖీకి అక్క చెల్లెమ్మలకు ఇవ్వాలి, కుటుంబాలు బాగుపడతాయని నమ్మిన ప్రభుత్వం ఇది. దేవాలయాల ట్రస్టన్, ఏఎంసీ ఇలా నామినేటెడ్ పదవుల్లో 50శాతం అక్కచెల్లెమ్మలకు ఇచ్చాం. అక్క చెల్లెమ్మలకు ఎలాంటి హానీకలగకూడదనే ఉద్దేశంతో రిత యాక్షన్ తీసుకు వచ్చాం. ఇందులో 1.17 లక్షల మంది రిజర్వ్ చేసుకున్నారు. 21 శతాబ్దపు ఆధునిక సమాజ మన రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి రాజాలు తయారుకావాలన్నదే సీఎం జగన్ సంకల్పమన్నారు . కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ప్రజల గొంతుకను అణిచివేయడం సాధ్యం కాదు..

న్యూఢిల్లీమార్చి25(యదార్థవాది) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలు ఇక దేశమంతా ప్రతిధ్వనిస్తాయని ఆయన సోదరి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రకటించారు. లిట్టర్ వేదికగా శనివారం ప్రియాంక ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలాస్త్రాలు సంధించారు. ప్రజల గొంతుకను అణిచివేయడం సాధ్యం కాదని ఆమె స్పష్టం చేశారు. పార్లమెంట్ కార్య కలాపాలకు సంబంధించిన వీడియోను ఆమె పోస్ట్ చేస్తూ ఈ ప్రశ్నలు వేసినందుకే రాహుల్ గాంధీపై దాడి చేశారని ఆమె రాసుకొచ్చారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి ప్రజల తరఫున ప్రశ్నలు లేవనెత్తితే అదానీ సోకరు ఆ గొంతును నొక్కివేయడానికి కుట్రపన్నారని ఆమె ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల చెప్పక తప్పదు ఆమె స్పష్టం చేశారు.శుక్రవారం ప్రియాంక మోదీ ప్రభుత్వంపై పరుష లీట్లు వేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఒక ప్రధాని(రాజీవ్ గాంధీ) కుమారుడిని దేశద్రోహి అంటూ మోదీ అనవరలు నిందించారని ఆమె పేర్కొన్నారు. గాంధీ కుటుంబాన్ని, కశ్మీరు పండిట్లు అందరినీ మోదీ పార్లమెంట్‌లో అవమానించారని ఆమె అన్నారు. అయిసప్టటికీ ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష పడలేదని, ఆయన పార్లమెంట్ సభ్యత్వం నుంచి అనర్హుడు కాలేదని ప్రియాంక వ్యాఖ్యానించారు. దేశ పార్లమెంట్ కన్నా ప్రజల కన్నా మీ స్నేహితుడు గౌతమ్ అదానీయే గొప్పవాడా అంటూ కూడా ఆమె మోదీని ప్రశ్నించారు.

జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లపై సీఆర్డీఏ కీలక ప్రకటన

అమరావతి మార్చి25(యదార్థవాది) ఏపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లపై సీఆర్డీఏ కీలక ప్రకటన చేసింది. జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లలో అకపై ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్లాట్లు కొనుగోలు చేయవచ్చని వెల్లడించింది. జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లలో ప్రభుత్వ ఉద్యోగులకు 10 శాతం ప్లాట్లు కేటాయించి నట్లు ప్రకటించింది. ఎంబజీ లే అథారిటీ లో 200 చదరపు గజాల ప్లాట్లు 58 ఉన్నాయని, 240 చదరపు గజాల ప్లాట్లు 188 ఉన్నాయని తెలిపింది. సీఆర్డీఏ ఆజా ప్రకటన నేపథ్యంలో, జగనన్న లే అథారిటీ లో ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం రాయితీతో ప్లాట్లు అందిస్తారు.

ఎల్‌బీ నగర్ చౌరస్తాకు శ్రీకాంతాచారి పేరు

మొదటిపేజీ తరువాయి..

కింద ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలో మొత్తం 12 పనులను రూ. 650 కోట్లతో చేపట్టామని కేటీఆర్ తెలిపారు. ఈ ఫ్లై ఓవర్ 9వ ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఇంకా మూడు ప్రాజెక్టులు మిగిలి ఉన్నాయి. ట్రైఫామిలీగూడలో నెకంట్ లెవల్ ఫ్లై ఓవర్, రెండు బాలింగ్ సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తాం. ఈ పనులను పూర్తి చేసిన కేర్రాతనే ఎన్నికలకు వెళ్లాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎల్‌బీ నగర్ చౌరస్తా దాటాలంటే గతంలో 15 నుంచి 20 నిమిషాల సమయం పట్టేదని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పుడు ఫ్లై ఓవర్ ఓవర్, అండర్ పాస్‌లు అందుబాటులోకి రావడంతో టూపిక్ ఇబ్బంది లేదు. ఈ ఫ్లై ఓవర్లు మాత్రమే కాదు, ప్రజా రవాణా మెరుగవడల్లను అవసరం ఉంది. మళ్లీ రాబోయే కేసీఆర్ ప్రభుత్వమే తుక్కుండా నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు మెట్రోను తీసుకువస్తాం. చాంపేశ్‌నగర్‌కు కూడా విస్తరిస్తాం. ఎంఎర్‌టీఎస్ వరకు కూడా మెట్రోను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాం. గడ్డి అన్నారం మార్కెట్‌లో వెయ్యి పడకల టిమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. రాబోయే నంవత్సరంనర కాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తాం అని వివరించారు. జీహెచ్ నంబర్ 118 రింద రతట్టా లుగా అపరిష్కృతంగా ఉన్న నమస్యను ఎమ్మెల్యే నుధీర్ రెడ్డి చొరవతో పరిష్కరించుకున్నాం. ఈ నెలాఖరు వరకు పట్టాలు అందించి, ఆ భారం నుంచి విముక్తి చేస్తాం. మిగిలిన కాలీంల వారికి కూడా న్యాయం చేస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే నుధీర్ రెడ్డి తరితరులు పాల్గొన్నారు.

కరోనాతో ఒక్కరోజే ఆరుగురు మృతి

న్యూఢిల్లీమార్చి 25(యదార్థవాది) దేశంలో కరోనా కేసుల పెరుగుదలతో మళ్లీ ఆందోళన మొదలైంది. కొత్తగా 1,590 కేసులు నమోదు కాగా మొత్తం కేసుల సంఖ్య 8,601కి చేరుకుంది. గడిచిన 146 రోజుల్లో నమోదైన కేసుల్లో ఇవే అత్యధికమని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండు రోజులుగా దేశంలో కరోనా కేసుల సంఖ్యలో పెరుగుదల మొదలైందని వెల్లడించింది. ఈ కేసులతో పాటు ఈ ఒక్క రోజే కరోనా వల్ల ఆరుగురు చనిపోయారని స్పష్టం చేసింది. వారిలో ముగ్గురు మహారాష్ట్ర కు చెందిన వారు కాగా, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్ కు చెందిన వారు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారని తెలిపింది. గడిచిన 24 గంటల్లో 910 మంది కోలుకోవడంతో ఈ వైరల్ ఇన్‌ఫెక్షన్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,41,62,832కి చేరుకుంది. రికవరీ రేటు 98.79 శాతంగా ఉంది. కేసు మరణాల రేటు 1.19 శాతంగా నమోదైంది. రోజువారీ పాజిటివిటీ రేటు, వీక్లీ పాజిటివిటీ రేటు వరుసగా 1.33 శాతం,1.23 శాతంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ కరోనా జాగ్రత్తలు విధిగా పాటించాలని కేంద్రం, అన్ని రాష్ట్రాలకు సూచిస్తోంది.

ఉపాధి కూలీల నుంచి వెండి నాణాలు స్వాధీనం

కరీంనగర్,మార్చి25(యదార్థవాది): తిమ్మాపూర్ మండలం గొట్టపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తుండగా కూలీలకు వెండి నాణెలు ఉన్న గురిగి ఒకటి దొరికాయి. కూలీలు గురిగిని పగలగొట్టి నాణెలను పంచుకున్నారు. ఈ విషయం తెలిసిన అధికారులు, తహసీల్దార్ గ్రామంలో ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశానికి చేరుకుని విచారణ చేపట్టారు. నాణెలు ప్రభుత్వానికి అప్పగించాలని కూలీలను తహసీల్దార్ ఆదేశించారు.. గురిగిలో మొత్తం 27 వెండి నాణెలు దొరికినట్లు ఉపాధి హామీ కూలీలు చెప్పారు. కూలీల దగ్గర నుంచి నాణెలను స్వాధీనం చేసుకున్న అధికారులు.. దొరికిన నాణెలు మిర్ మహబూబ్ అలీ నవాబ్ కాలంలో 1869 నుంచి 1911 వరకు చలామణిలో ఉన్నట్లు పురావస్తు శాఖ గుర్తించింది.

కర్ణాటకలో 124 మంది కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

బెంగళూరు,మార్చి25 (యదార్థవాది) కర్ణాటకలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్వరలో ఎన్నికలు జరగనున్న కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు కాలం మే 24న ముగియనుంది. నోటిఫికేషన్ వెలువడక ముందే ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోవాలని అధికార పార్టీ బీజేపీ ప్రణాళికలు రచిస్తుంటే దానికి చెక్ పెట్టాలని కాంగ్రెస్ ఆ రెండు పార్టీలకు పాతి వ్వాలని జేడీఎస్ ప్రణాళికలను ముమ్మరం చేశాయి. ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేసిన కాంగ్రెస్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ 124 మంది అభ్యర్థులతో శనివారం తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో మాజీ ముఖ్యమంత్రి సిద్ద రామయ్య, కేపీసీసీ అధ్యక్షుడు దీకే శివకుమార్ కూడా ఉన్నారు. మాజీ సీఎం సిద్దరామయ్య వరుణ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతుండగా, శివకుమార్ కనకపుర నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. దీంతో గడువుకన్నా ముందే ఎన్నికల పతిపాదన మగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నన్నాహాలను చేస్తోంది. దీంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశముందని తెలుస్తోంది. 2018లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 224 స్థానాలకు గాను బీజేపి 104 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 78 సీట్లు, జెడిఎస్ 37 సీట్లు క్లైసం చేసుకున్నాయి. కర్ణాటక ప్రజాస్వామ్య జనతా పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ చెరో సీటు దక్కించుకోగా.. ఒక ఇండిపెండెంట్ సైతం గొలుపొందారు. పార్టీ సీనియర్ నేత, మాజీ సీఎం సిద్ద రామయ్య, పీసీసీ అధ్యక్షుడు డీకే కుమార్ ఉన్నారు. మరో ముఖ్య విషయమేమిటంటే సిద్ద రామయ్య.. తన కుమారుడు యతీంద్ర స్థానమైన మైసూరులోని వరుణ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఈ సారి కోలార్ నుంచి కాకుండా వరుణ నుంచి పోటీ చేయాలని రాహుల్ గాంధీ సూచన మేరకు సిద్దరామయ్య ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సిద్ద రామయ్య వరుణ నుంచి పోటీ చేయనుండటంతో.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కొడుకు ఎక్కడుంచి పోటీ చేస్తారన్న దానిపై జనంలో ఆసక్తి నెలకొంది. తాజాగా పార్టీ ప్రకటించిన జాబితాలో జనుల ఆయన పేరు కూడా లేకపోవడంతో యతీంద్రకు ఎమ్మెల్యేగా కాకుండా ఎంపీ టికెట్ ఇచ్చే అవకాశాలున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి.

బండికి మరోసారి సిట్ నోటీసులు

హైదరాబాద్,మార్చి25(యదార్థవాది) బండి సంజయ్‌కు మరోసారి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇంటికి శనివారం సిట్ అధికారులు చేరుకున్నారు. అదివారం విచారణకు హాజరు కావాలని సిట్ అదేశాలు జారీ చేసింది. అయితే సిట్ నోటీసుపై స్పందించిన బండి సంజయ్.. విచారణకు హాజరుకావాలా, లేదా అనే అంశంపై తుది టీగర్ టీంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సిట్‌లో ఇద్దరి విచారణ జరపాలనే డిమాండ్ కు కట్టుబడి ఉన్నామని తెలిపారు. టీఎస్‌ఎస్‌పీ పేపర్ లీక్ కేసులో నమ్మలేని నిజాలున్నాయన్న తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు మూడు రోజుల క్రితం కూడా సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24న తమ ఎదుట హాజై విచారణ అందించాలని నోటీసుల్లో పేర్కొంది. బండి సంజయ్ తన నివాసంలో లేకపోవడంతో అక్కడే నోటీసులను అధికారులు అతికించారు. గ్రూప్ 1లో వీఆర్ఏ నేతల పిల్లలు, బంధువులు క్వాలిఫై అయ్యారని రెండ్రోజుల క్రితం బండి సంజయ్ ఆరోపించారు. ఒకే మండలం నుంచి 50 మందికి పైగా క్వాలిఫై అయ్యారని, ఒక చిన్న గ్రామంలో ఆరుగురు క్వాలిఫై అయ్యారు, దీనికి మంత్రి కేటీఆర్ బాధ్యులని బండి సంజయ్ ఆరోప ణలు చేశారు. కేసీఆర్ నియమించిన సిట్ విచారణ ఎలా చేయగలదని ఆయన ప్రశ్నించారు. నయీం ప్రైర్, సిసి కారం ట్రగ్స్ తరహాలోనే పేపర్ లీకేజ్ కేసును సిట్‌కు అప్పగించి పక్కదారి పట్టించే కుట్ర జరుగతోందని బండి సంజయ్ అనుమానం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా విచారణతోనే వాస్తవాలు బెలుగులోకి రాస్తాయన్నారు. మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలిందేనని, తురలో కేటీఆర్ నిర్వాకాన్ని ప్రజల ముంచు ఎరజామని బండి సంజయ్ తెలిపారు. అయితే అవ్వడు సిట్ విచారణ హాజరు కాకపోవడంతో మరోసారి బండి సంజయ్‌కు నోటీసులు జారీ చేసింది

9కొత్త మెడికల్ కాలేజీల్లో వేగంగా పనులు

వైద్య విద్యార్థులకు హాస్టల్ వసతి పూర్తి కావాలి
ఉమ్మడి ఎపిలో 5 కాలేజీలు ఉంటే ఇప్పుడు 26కు చేరిక
కొత్త కాలేజీలకు అనుగుణంగా
స్టాఫ్ నియామకానికి ఆదేశాలు
అధికారులతో సమీక్షించిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,మార్చి25(యదార్థవాది): రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు చేయబోతున్న తొమ్మిది మెడికల్ కాలేజీలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. తొమ్మిది కాలేజీల్లో వైద్య విద్యార్థులకు అవసరమయ్యే హాస్టల్ వసతి సహా అన్ని కల్పించాలని అధికారులకు సూచించారు. తరగతులు ప్రారంభమయ్యే నాటికి అవసరమైన పరీ,సర్, ఎక్విప్మెంట్ సిద్ధం చేయాలని ఆదేశిం చారు. మెడికల్ కాలేజీల నిర్మాణ పనులపై శనివారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో నమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ‘‘ఈ జాల్లె జగన్న నాటికి అకడమిక్ ఇయర్ ప్రారంభం అయితే కొత్తగా 9జిల్లాల్లో వీద్య, వైద్యం ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. ఈ ఏదాది 9 మెడికల్ కాలేజీలు సాధిస్తే, రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 26 కు చేరుతుందని, ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3690కి పెరుగుతుందని చెప్పారు. కొత్త ఏర్పాటుకు ముందు 5 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు 26కు చేరుకుందని వైద్యం, విద్యను బలోపేతం చేయాలన్న సీఎం కేసీఆర్ సంకల్పకు నిదర్శనం అన్నారు. 60 ఏళ్లలో 5 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, గడిచిన 8, 9 ఏళ్లలో 21 మెడికల్ కాలేజీలు రావడం గొప్ప విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటే కూడా ఇవ్వలేదనీ, అయినప్పటికీ మొకరాకుండా సీఎం కేసీఆర్ ప్రజలకు వైద్యం, వైద్య విద్యను చేరువ చేసేందుకు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని వివరించారు.తొమ్మిది మెడికల్ కాలేజీలు ప్రారంభించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 67 మందికి ప్రమోషన్లు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. 210 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు వారం రోజుల్లో కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 1,442 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక పరీక్ష చివరి దశకు చేరిందని, రెండు మూడు రోజుల్లో ప్రొవిజనల్ మెరిట్ లిస్టును విడుదల చేసి, పది రోజుల్లో తుది నియామక పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సెలింగ్ నిర్వహించి తొమ్మిది మెడికల్ కాలేజీల్లో వీరిని నియమించాలన్నారు. కాలేజీల విషయంలో సమన్వయం కోసం మంత్రుల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, అజయ్ కుమార్, పలు జిల్లా కలెక్టర్లతో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ మార్గానిర్దేశంలో గతేడాది 8 మెడికల్ కాలేజీలు ఒకేసారి ప్రారంభించి రికార్డు సృష్టించామని, ఇదే స్ఫూర్తితో ఈ ఏదాది కరీంన గర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల, అసిఫాబాద్ జిల్లాల్లో ఎంబీబీఎస్ అకడమిక్ ఇయర్ ప్రారంభమ యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.అన్ని కాలేజీల నేషనల్ మెడికల్ కమిషన్ నుంచి అనుమతులు పొందేలా నిర్ణయం తుందాలన్నారు. ఎసివిసి నిబంధనలు సంతృప్తి చెందేవి ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ లోపాలు లేకుండా చూడాలన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ బృందం పరిశీలనకు మన్నన్న నేపథ్యంలో పనులు వేగవంతం చేయాల న్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని అధికారుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మంత్రి కోరారు. మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేసేందుకు ఈ నెల 28 న ఆయా తొమ్మిది జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, కాలేజీల ప్రిన్సిపల్స్, ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. వచ్చే వారం రోజుల్లో కొత్త మెడికల్ కాలేజీలు సందర్శించి, పనులు వేగం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో హెల్త్ సెక్రెటరీ రిజ్వి, వీఎంఅండ్ రమేశ్ రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, నిమ్స్ డైరెక్టర్ వీరయ్య, టీఎస్ఎంఎస్ బోర్డు సీఈ చంద్రశేఖర్ రెడ్డి, టీఫ్ ఇంజినీర్, ఇతర ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.

మా ఉద్యోగాలు మాక్కావాలి

హైదరాబాద్, మార్చి25(యదార్థవాది) టీజెసి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి టీఎస్పీఎస్ పేపర్ లీకేజ్ వ్యవహారాన్ని అస్త్రంగా వాడుకున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు అతని పెకంగా మారిని టీఎస్పీఎస్ పేపర్ లీకేజ్ వ్యవహారంతో నిరుద్యోగులలో ప్రభుత్వంపై వ్యతిరేకతను రగిల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మార్చి 25 తేదీన నిరుద్యోగ మహోదృం, ర్యాలీకి ప్రభుత్వపై ఒత్తిడి పెంచాలని బండి సంజయ్ భావిస్తున్నారు. మన నొకరిలు మాక్కావాలి అన్న నినాదంతో ఆందోళనకు ప్రీకారం చుదుతున్నారు. టీఎస్పీఎస్ పేపర్ లీకేజ్ కి కారణమైన కేటీఆర్ ను క్యాబినెట్ నుంచి భర్తర్ చేయాలని.. టీఎస్పీఎస్ పరీక్షలు రానిని నిరుద్యోగులకు ఒక లక్ష రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలని, అంతేకాదు పేపర్ లీకేజ్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి అంటూ ప్రధాన డిమాండ్లతో బీజేపీ మహా ధర్నా నిర్వహించనుంది. మార్చి 25వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగ మహాధర్నా నిర్వహించి, నిరుద్యోగులతో కలిసి బీజేపి నేతలు దీక్ష చేయనున్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కారన్న బీవేక్

హైదరాబాద్,మార్చి25(యదార్థవాది) రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని బీజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు బీవేక్ వెంకటస్వామి అన్నారు. తెలంగాణ తెచ్చుకుంది రాష్ట్ర ప్రజల కోసమా? కల్వకుంట్ల ఫ్యామిలీ కోసమా? అని ప్రశ్నించారు. సీక్ట కేసీఆర్ ఫామ్ హౌజ్ కు , నధులు అంధా కాంట్రాక్టర్లకు, నియామకాలు కేసీఆర్ కుటుంబ సభ్యులకు ఎట్లాయి విమర్శించారు.ఏ కార్యక్రమం జరిగినా కేటీఆర్ వెళ్లి శంకుస్థాపన చేస్తున్నారు. పేపర్ లీక్ కేసులో కూడా కేటీఆర్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. కేసీఆర్, కేటీఆర్.. వాళ్ల పైరవీ దారులకు ఉద్యోగాలు రావాలనే పేపర్ లీక్ చేశారని ఆరోపించారు. 30 లక్షల నిరుద్యోగులకు లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్.. దేశంలోనే నంబర్ వన్ అవినీతి ముఖ్యమంత్రి అని బీజేపి నెంటలస్వామి ఆరోపించారు. ఈ అవినీతి ముఖ్యమంత్రికి నర్లన గుణపాలం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు మంత్రులకు అవాయిలర్ మెంట్ ఇవ్వకుండా రియంత్రణ్ణ పాలన చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ భృతి ఇవ్వడానికి నిధులు లెవ్వు రాసే..కాళేశ్వరం కాంట్రాక్టర్ మెఘా కృష్ణా రెడ్డికి లక్ష కోట్లు దోచిపెట్టిండని ఆరోపించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

ఖమ్మంలో ఇద్దరు, సూర్యాపేటలో ఇద్దరు మృతి

హైదరాబాద్,మార్చి25(యదార్థవాది) సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం అవంపాముల వద్ద ట్రాక్టర్‌ను ఓ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆకుపాయల వద్ద ఆటీయ రహదారిపై కొందరు కూలీలు మొక్కలు నాట చేస్తున్నారు. ఈ క్రమంలో వేగంగా వచ్చిన లారీ అదుపతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టి వారిపైకి దూసుకెళ్లింది. దీంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఘటనలో ఖమ్మంలో ఓ బైక్ అదుపతప్పి ఫ్లైఓవర్‌ను ఢీకొట్టింది. దీంతో మోటారుసైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు చనిపోగా, మరొకరు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. మృతులను మేడేపల్లికి చెందిన కవరాపుకృష్ణ, భరయ్యమార్గ్ గర్తించారు. కుటుంబసభ్యులకు దహ ఖానుల తరలింపారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాహుల్‌పై అనర్హత వేటు దారుణం

బజెపి దాష్టీకాలకు పరాకాష్ట : ఇంద్రకరణ్

ఖర్,మార్చి25(యదార్థవాది) రాహుల్ గాంధీపై పార్లమెంట్ అనర్హత వేటునే యదార్థి అబవి పర్యవేక్షణ, న్యాయ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా ఖండిరించారు. దిశ్రిని ప్రశ్నిలు పెరిగాయని, విపక్ష పార్టీలపై కక్షసాధింపు దోరణితోనేనుల పెడుతున్నారని మండిపడ్డారు. నిర్మల్ నియోజకవర్గ సోన్ మండల కేంద్రంలో నీ రాజ రాజేశ్వర స్వామి శిలాలయాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సందర్శించారు. శిలాలయం లో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాత్కూగర నిర్మాణ దా టి ఆర్ అంబేద్కర్, శిలాగ్రామ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాలకు మంత్రి నివాళు లర్పించారు.

మండల గ్రామ సర్పంచ్, అధికారులతో జిల్లా కలెక్టర్ కొయ కర్ణన్ కొరంగల్ ఎమ్మెల్యే వల్లం నరేందర్ రెడ్డి తో కలిసి మన ఊరు మన బడి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వల్లం నరేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయోజనం సూర్యలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలనే ఉద్యేశం తో పాఠశాల లను అన్ని హంగులతో నిర్మించాలనే ఉద్యేశం తో ఉన్నారన్నారు. మద్దూర్ మండలంలో మొత్తం 28 పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని అన్ని పాఠశాలలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్ని కొన్ని చోట్ల ప్రహరీ గోడల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణ, కిచన్ షెడ్ల నిర్మాణ పనులలో జాప్యం జరిచారదంతో పనులు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తిచేయలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న కలెక్టర్‌కి లేదా నా దృష్టికి తీసుకోరాలన్నారు. ఏప్రిల్ చివరి వరకు అన్ని పాఠశాలు ప్రారంభం చేసుకొనెటట్లు తగు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నవాటి లో ఫర్నిచర్ ను తరలించడం జరుగుతోందని, జిల్లా లో ఇంకా కొరత లేదని ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటికి డబ్బులను అందించడం జరిగిందని మన ఊరు మన బడి పనులలో జాప్యం వహించవద్దన్నారు.

సీఎంను గద్దె దింపడమే లక్ష్యం

జీ.సీల ఓట్ల కోసమే అసెంబ్లీలో తీర్మానం

చిలకూరిపేట, మార్చి 25 (యుదార్థవాది) వాళ్ళికి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపిస్తున్నారు. దీనిని నిరసిస్తూ స్థానిక తాసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్టి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ మారినిగానే వైసిపి ప్రభుత్వం చేస్తుందని, ఏరాజకీయ పార్టీ అయినా తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని అందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఎస్టీలకు ఈ విధమైన అన్యాయం చేయడం చాలా దారుణమని నాయకులు ఆగ్రహ వ్యక్తం చేశారు. ప్రక్క రాష్ట్రమైన తెలంగాణలో ఇటువంటి బిల్లులు తీర్మానం చేసి పార్లమెంట్ కి పంపిస్తే తోసి బుచ్చారని, ఇదంతా టీసీలను మోసం చేయడం కోసమే కాకుండా వారి ఓట్ల కోసం ఈ విధమైనటువంటి నిర్ణయం సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకున్నారని నాయకులు ఉద్ఘాటించారు. దీనిపై ప్రతి ఒక్క బీసీ సోదరుడు మేలుకొని పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని గద్దె దించడం కోసమే వైజిక లక్ష్యంగా మని చేస్తామని ఎస్టీ నాయకులు ముక్త కంఠంతో ఖండించారు. అనంతరం తాహసీల్దార్ జి.సుజాతకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘ జిల్లాదేవిక రాష్ట్ర అధ్యక్షులు బి.క్రీను నాయక్, ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు, వట్టణ గౌరవ అధ్యక్షులు బి.చిన్న నాయక్, అధ్యక్షులు పాలపర్తి క్రీనివాసరావు,మండల నాయకులు దేవరకొండ గోపికృష్ణ, కోతాధికారి బి. రాంబాబు నాయక్ విద్యార్థి కన్వీనర్ వి.వాగ్యానాయక్, నూగాల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బి. క్రీను నాయక్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యూత్ అధ్యక్షులు జె.రాంబాబు నాయక్ జిల్లా కార్యదర్శి రామావతు బాలకృష్ణ నాయక్, బాలకోటి నాయక్, జరపల సీతారాం నాయక్, రామోజీ శెట్టి నాయక్, కె.నాగరాజు నాయక్ బి.శిరీష్ భాయి తోపాటు పీసీ గిరిజన సంఘాల బక్తవేదిక నాయకులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

కులాలను రెచ్చగొడుతూ.. జనసేన రాజకీయాలు

తిరుపతి, మార్చి 25 (యుదార్థవాది) ఒక రాజకీయ పార్టీగా ఏర్పడిన జనసేన పార్టీ కులాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేయడం సబబు కాదని వైఎస్ఆర్‌సిపి యువజన నాయకులు అజయ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ 30 శాతం ఓట్లు ఉన్నాయని చెప్పుకునే జనసేన పార్టీ నాయకులు, నిజంగా మీకు 30 శాతం ఓట్లు ఉంటే టిడిపితో పొత్తు ఎందుకు అని ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదని మీ పార్టీ తరపున ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసి మీ ఓటు బ్యాంకు ఉందని మీరత్తా చూపు ఉందాల్సింది అని అన్నారు. సినిమా రిలీజ్ అయినప్పుడు సినిమా చూసేందుకు వచ్చిన యువకులు గుంపుల గుడి టికెట్లు తీసుకొని సినిమా చూసేాళ్ళు జనసేన పిల్లసేనలుగా తయారై ఏ అర్థత లేని ఈ పిల్ల సేన, అన్ని పాములు అడుతున్నాయని వాసపామ ఆడింటట అదేవిధంగా పిల్లసేనలు ఆడుతున్నాయి, కానీ రాజకీయ విలువలతో కూడిన నాయకులపై దుష్ప్రచారాలు, దుర్భుసలాడుతూ మాట్లాడటం మంచిది కాదని భూమన కుటుంబం జోలికి వస్తే దీని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పుడు మళ్లీ టీడీపీతో పొత్తు పెట్టుకుని ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేయలేదు. పొత్తులతో పార్టీలు నడుపుకునే పీళ్ళు టిడిపి తో పొత్తు కోసం చంద్రబాబు నాయుడు కాళ్లు పిన్నీస్ తో పొత్తు కోసం మాయావతి కాళ్లు దానికి ముందు మోదీ కాళ్లు పట్టుకునే పీళ్ళు మరి రాలేయే రోజుల్లో ఎవరు కాళ్లు పట్టుకుంటారు చూడాల్సిందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గమే లేని పవన్ కళ్యాణ్ టిడిపి తో పొత్తు సీఎంగా పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు లోకేష్‌ను ముఖ్యమంత్రి చేయాలని చంద్రబాబు నాయుడు చూస్తున్నాడని పవన్ కళ్యాణ్ నిన్న పత్తలో పెట్టుకున్నాడు, మీకు రాసున్న ఎన్నికల తర్వాత పవణ్ కు చెప్పుతోటు తప్పదు అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు పసుపులేటి సురేష్ మాట్లాడుతూ కిరణ్ రాయల్ అని చెప్పుకునే కిరణ్ ఏనాడైనా ఇంటిపేరు చెప్పుకున్నారా అసలు నా కులమే కాదని అన్నారు. నీ కులాన్ని దాచుకొని రాయలని చెప్పుకునేందుకు మాట్లాడే అర్థత లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ శెట్టి,వాసు, రాజశేఖర్, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాయదారి బీజేపీని తరిమి కొట్టాలి

సీపీఎం జన చైతన్య యాత్రలో ఎంపీ నామా

నేలకొండపల్లి సభలో బీజేపీపై నామ నిప్పులు

ఖమ్మం, మార్చి 25 (యుదార్థవాది) నేలకొండపల్లిలో శనివారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో జరిగిన జన చైతన్య యాత్రను బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి,సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నేలకొండపల్లి బౌరాస్తాలో జరిగిన సభలో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాకంటక,ప్రజా వ్యతిరేక బీజేపీని తక్షణమే గద్దె దించి ఇంటికి పంపించకపోతే దేశానికి పెద్ద ప్రమాదమని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.అదాని వంటి కార్పొరేట్ దిగ్గజాల అదుగులకు మదుగులు ఒత్తుతున్న మోదీ ప్రభుత్వాన్ని సాగనంపాని మండిపడ్డారు. బీజేపీ అధికారంలో లేకుంటా ఉద్భమించాల్సొన్నారు.అదాని వంటి వారికి దోచి పెడుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు.అదానీ అంశంపై పార్లమెంట్ ప్రారంభమైన నాటి నుంచి ఉభయ సభల్లో పోరాడుతున్నా మాట్లాడనివ్వని అమాశాం ఇవ్వకుండా ఎంపీల గొంతు నొక్కుతున్నారని అన్నారు. అందులో భాగంగానే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారని అన్నారు.అనారు స్పాతంత్యం కోసం ఎలా పోరాడేమో ఈరోజు కూడా అదే పరిస్థితి ఎర్పడిందన్నారు. సీపీఎం కేసీఆర్ ఎదురొడ్డి పోరాడుతుంటే దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారని,రాష్ట్రంపై కక్ష సాధింపుతో వ్యవహరిస్తుందన్నారు.ఇది పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. నల్ల చట్టాలు తెస్తే పోరాడి వెనక్కి తీసుకొనేలా చేశామని అన్నారు.మూడోసారి కేంద్రంలో ఆ పార్టీ ప్రభుత్వం రాకూడదని, అందుకోసం అందరం సమైక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికే లేకుండా చేయాలన్నారు. సీపీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అగ్ని రగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. రైతుల కోసం పెట్టిన రైతు బంధు, 24 గంటల ఫ్రీ కరెంట్ ఒక చరిత్ర అని నామ నాగేశ్వరరావు అన్నారు. మోయలేని భారాలు మోపిన బీజేపీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. సర్వం సమాయత్తమై బీజేపీ ని ఎండగట్టాలని, డిపాజిట్లు దక్కకుండా చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు.ఇంకా ఈ సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిలకటంటి రంగారెడ్డి, నున్నా నాగేశ్వరరావు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, టెలికం సలహా మండలి సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, బండి రమేష్, జిల్లెడ్ చీర్ల ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీకి.. స్థలం పరిశీలించిన అధికారులు

అర్హతే ప్రామాణికంగా అర్హులైన లబ్ధదారులందరికీ

కోయకొండ, మార్చి 25 (యుదార్థవాది) : చెలుగుబంధ తదితర ప్రాంతాలలో సంబంధిత అధికారులతో కలిసి స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అర్హులైన ప్రతి ఒక్కరికి నివేశన స్థలాలు కేటాయించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తూర్పుగోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాజానగరం తాససభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శనివారం రాజానగరం మండలంలో పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇళ్ల స్థలాల లేఅవుట్ల కోసం వెలుగుబంధ,తూర్పు గాను గూడెం తదితర ప్రాంతాలలో స్థలాలను తహసీల్దారుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ వెలుగు బంధ గ్రామంలో పేద ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం ఇదివరకే భూ సేకరణ క్రింద 17 ఎకరాల 71 సెంట్లు స్థలాన్ని గుర్తించడం జరిగిందని ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూలం చిన్న,రాజానగరం తాసిల్దార్ ప్రసన్నకుమార్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ప్రజా సంఘం..

మహాసభలను విజయవంతం చేయాలి

అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల

రంగారెడ్డి జిల్లా, మార్చి 25 (యుదార్థవాది) ఏప్రిల్ రెండవ తేదీన శంషాబాద్ లో నిర్వహించే అంబేద్కర్ ప్రజా సంఘం మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం కోరారు. మండల మహాసభల కరపత్రాలను శనివారం శంషాబాద్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నర్వ మానవ సమానత్వం అన్న అంబేద్కర్ ఆలోచన విధానంతోనే దేశం అభివృద్ధి పథాన పయనిస్తుందన్నారు. అనేక కుల, మతాల సంగమంతో లౌకిక దేశంగా వెలుగొందుతున్న భారతదేశంలో నేటికీ అసమానత వ్యవస్థ మనుషుల మధ్య చిచ్చు రగుల్చుతూనే ఉందన్నారు. కులం, మతం పేరుతో మనిషి మనిషి చంపే దౌర్భాగ్య స్థితి వల్ల దేశం అల్లకల్లోలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అన్ని విధాలుగా రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలే దురాచారాలను పాటిస్తూ మానవ మనుగడకు ఆటంకంగా మారుతున్నాయి అన్నారు. తరాల నాటి అంతరాల అటువిక వ్యవస్థను తిరిగి నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్న పాలక పక్షాలు దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తున్నాయి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక సమానత్వం, సోదర భావాన్ని పెంపొందించిన అతి గొప్ప భారత రాజ్యాంగం పై కుట్రలు చేయడం అవివేకం అన్నారు. అన్ని కులాల మహిళలతో పాటు బడుగు, బలహీన వర్గాల పాత్రులు కాపాడే ఈ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కలిగి, ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలు పాలుపంచుకునే సమ సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమానత్వాన్ని వ్యతిరేకించే శక్తులు, వ్యక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ దిశగా సమాజాన్ని సన్నద్ధం చేయడం కోసం అంబేద్కర్ ప్రజా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. కాపుల సమాజ అభ్యున్నతి కోరుకునే తమ సంఘం శంషాబాద్ మండల మహాసభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు హెచ్.ఉమ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జెడి.రమేష్, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి పెద్దేటి జ్యోతి, నాయకులు బస్వరాజ్, ఎర్ర రతన, అబ్బం రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా దుగ్గింపూడి

దేవరుప్పుల, మార్చి 25 (యుదార్థవాది) జనగాం జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్న పాలకవర్గం ఎన్నికను చేసిన సమావేశంలో దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామానికి చెందిన దుగ్గింపూడి కిరణ్ కుమార్ రెడ్డిని జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండో సారి నన్ను జిల్లా అధ్యక్షులు గా ఎన్నుకున్న జిల్లా రేషన్ డీలర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి జిల్లాలో రేషన్ డీలర్ల అవి తక్కువ కమిషన్‌తో పనిచేస్తున్నారని.. దీంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.

ఏపీజీపిసిఎల్ విద్యార్థులకు మద్దతు రెగ్యులర్ ఉద్యోగుల సమస్యల కోసం

కోడుకొండ, మార్చి 25 (యుదార్థవాది) విజ్ఞేశ్వరం ఏపీజీపిసిఎల్ రెగ్యులర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం తాసన సభ్యులు జక్కంపూడి రాజా హామీయిచ్చారుూ కార్మికులకు అందవలసిన జెనిఫిట్స్ అన్నీ అందించే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కారానికి సహకరించి ఆ రు కోవాలని విజ్ఞేశ్వరం ఏపీజీపిసిఎల్ రెగ్యులర్ ఉద్యోగులు శనివారం మెళ్ళే రాజాకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా విజ్ఞేశ్వరం ఏపీజీపిసిఎల్ ఉద్యోగుల తరుపున వర్కింగ్ ప్రెసిడెంట్ కే సూర్య నారాయణ జనరల్ సెక్రెటరీ ఎన్ సూర్యనారాయణ తదితరులు తమ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు వివరించారు. సంస్థ నందు 76 మంది పర్మినెంట్ ఉద్యోగులు పనిచేస్తున్నారని,ఫ్యాక్టరీ లే ఆఫ్ ప్రకటించిన తర్వాత లే ఆఫ్ 1947 కార్మిక చట్ట ప్రకారం ఉద్యోగులకు సగం జీతం చెల్లించాల్సి ఉండగా అలా కాకుండా చట్ట విరుద్ధంగా 20 శాతం మాత్రమే చెల్లిస్తుందన్నారు. కంపెనీ నడవలేనప్పుడు ఇవ్వవలసిన గ్రాట్యూటీ, ప్రావిడ్ ఫీన్ ఎన్ క్యాష్ మెంట్, రిట్రెంచ్ మెంట్ జెనిఫిట్స్ ఇవ్వాల్సి ఉండగా కేవలం గ్రాట్యూటీ మాత్రమే చెల్లిస్తామని,అంతకు మించి ఏమీ చేయలేమని యాజమాన్యం చెబుతున్నారన్నారు. గత 24 సంవత్సరాలుగా పర్మినెంట్ ఉద్యోగులుగా పొందుతో పనిచేస్తున్నామని, తమతో ఎటువంటి చర్చలు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందని అందువల్ల 76 కుటుంబాల రోడ్డుమీద పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తగిన న్యాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే రాజాకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ తమ కుటుంబం ఎల్లవ్యుదూ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. తన తండ్రి దివంగత నేత జక్కంపూడి రామ్మోహనరావు కార్మికుల పక్షపాతి అని ఆయన నిరంతరం కార్మికుల పక్షన నిలబడి వారి సమస్యలను పరిష్కరించే వారన్నారు. విజ్ఞేశ్వరం ఏపీజీపిసిఎల్ కార్మికుల సమస్యలను స్థానిక తాసనసభ్యులు, రాష్ట్ర హెనా శాఖ మంత్రి తానేటి వనిత, లేబర్ కమిషనర్ వారి దృష్టికి తీసుకువెళ్లి కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞేశ్వరం ఏపీజీపిసిఎల్ ఉద్యోగుల తరుపున వర్కింగ్ ప్రెసిడెంట్ కే సూర్యనారాయణ జనరల్ సెక్రెటరీ ఎన్ సూర్యనారాయణ,నిఖ్వంది వి.సించాచలం నాయుడు,సిహెచ్ క్రీవాసన్,టి.రాంబాబు,ఎన్వి రమణ,భద్రం తదితరులు పాల్గొన్నారు.

వినాయక నగర్, మార్చ్ 25 (యదార్థవాది) : బిజెపి తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో "నిరుద్యోగ మహాధర్నా"మా నౌకరీలు మాకు కావాలి అనే విషయమై పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు వివిధ యూనివర్సిటీ జేఏసీ బీఎస్సీ బాధ్యులు నిరుద్యోగులు శనివారం ఉదయం నుంచి సాయంత్రం బదు గంటల వరకు దీక్షలో పాల్గొన్నారు. ధర్నా చౌక్ ఇందిరా పార్క్ వద్ద జరిగిన ఈ ధర్నాలో వినాయక నగర్ నుండి బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు. ఈ ధర్నాలో డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఎక్స్ కౌన్సిలర్ ఆనంద్ గౌలికర్, ఓబిసి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోపాలకృష్ణ యాదవ్, రాష్ట్ర ఎస్టి మూర్చ విమెన్ కన్వీనర్ ఉమామహేశ్వరి, నీలం శ్రీనివాస్,మహిళా మోర్చా అధ్యక్షురాలు సుశీల,డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి చైతన్య, అంజలి, బీజేవైఎం కార్యదర్శి మహేష్, నిఖిల దినకర్ ,సూర్యకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ ధర్నాలో పెద్దశంకరంపేట నేతలు

పెద్ద శంకరంపేట్, మార్చి 25 (యదార్థవాది) : టిపిపిఎస్సి ప్రశ్నాపత్రం లీకేజీలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నేతృత్వంలో మా కొలువులు మాకు కావాలి అనే నినాదంతో చేపట్టిన నిరుద్యోగ మహాధర్నాలో పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ పాల్గొన్నారు.30 లక్షల మంది నిరుద్యోగులు వారి కుటుంబాల భవిష్యత్తుకు ముడిపడి ఉన్న ఈ సమస్య పరిష్కరించే వరకు బిజెపి వారికి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాసుల తోపాటు కోణం విఠల్. బిజెపి మండల నాయకులు కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరంగా సీఎంఆర్ఎఫ్

పెద్దశంకరంపేట, మార్చి 25 (యదార్థవాది) : పేట మండల పరిధిలోని బుజరాన్ పల్లి గ్రామానికి చెందిన నిరుడు సాయిలుకు 42 వేల సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శనివారం లబ్ధిదారుడికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణ,మాజీ సర్పంచ్ రాములు, తదితరులున్నారు.

వికలాంగుడికి వీల్ చైర్ పంపిణీ

నేరేడ్మెట్, మార్చి 25 (యదార్థవాది) : మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు సూచనల మేరకు నేరేడుమెట్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో అపార్ట్మెంట్లో గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి అగ్నిప్రమాదం జరగడంతో అపార్ట్మెంట్లో నివసించే వికలాంగుడైన తరుణ్ కుమార్ కి చెందిన వీల్ చైరుకు నిప్పు అంటుకోవడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ మల్కాజ్గిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి శనివారం డిఫెన్స్ కాలనీలోని కార్పొరేటర్ కార్యాలయంలో వికలాంగుడైన తరుణ్ కుమార్ కు వీల్ చైర్ ను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆలోచించి ఆపదలో ఉన్న వారికి ఎప్పుడూ అండగా నిలబడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి శివ మహేష్, సాయి గౌడ్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పెబ్బేరు, మార్చి 25 (యదార్థవాది) : పెబ్బేరు మండలంలోని శాఖాపురం గ్రామంలో ప్రగతి విద్యాలయం పాఠశాలల్లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భీమ్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్ నగర్, మార్చ్ 25 (యదార్థవాది) : తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రమంతా సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఎఫ్సాస్ ఖాన్ పేట బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కేశంపేట మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ సర్కార్ ప్రవేశపెడుతున్న పథకాలు సకల జనులకు అందుతున్నాయని, సంక్షేమ పథకాలు అందని గడపలేదని స్పష్టం చేశారు. ప్రజల క్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని, సంక్షేమ పథకాల గురించి గడపగడపకు చేరవేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. తొమ్మిది యేండ్ల పాలనలో తెలంగాణ సర్కారు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అభివృద్ధికి మారు పేరుగా తెలంగాణ నిలిచిందని అన్నారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టే పనిలో ఇతర పార్టీ నాయకులు ఉన్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ సర్కార్ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఒక్కరికి వివరించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.

సిసి రోడ్డును ప్రారంభించిన యాదలక్ష్మి

నరసింహుల పేట, మార్చి 25 (యదార్థవాది) : నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలోని ఎండి యాకూబ్ ఇంటి నుండి పిట్టల లింగయ్య ఇంటి వరకు నిర్మాణం చేపడుతున్నారు. దోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ సహకారంతో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ గ్రాంట్ కింద 5లక్షల రూపాయలు మరియు స్టేట్ ఫైనాన్స్ ఎం.పీ.టీ.సీ నిధులనుండి 2 లక్షల 50 వేల గ్రాంటు కలిపి 7.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డును సర్పంచ్ జొన్నగడ్డ యాదలక్ష్మి ఎంపీటీసీ పాతూరి మధు రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ దోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల అభివృద్ధి పనులు చేసిన ఘనత దోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ దేనని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో దోర్నకల్ నియోజకవర్గంలో మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చిమ్ముల వెంకటరెడ్డి వార్డు మెంబర్లు పాతూరి అనంతరెడ్డి ఇర్రి ప్రతాపరెడ్డి హెచ్ రామ తార మహేష్ ఎస్కే అమీనా సాయబుద్దిన్ గ్రామ ప్రజలు చిలువేరు అబ్బ సాయిలు అక్కిరెడ్డి వెంకటరెడ్డి పాతూరి వెంకట్ రెడ్డి పిట్టల లింగయ్య జొన్నగడ్డ యాకయ్య వీరయ్య జక్కి మురళి చిర్ర మధు జక్కుల యశ్వంతు చిన్నాల నవీన్ జక్కుల యాకన్న సర్వేశ్వర చారి గంగాధరి బిక్షం నవీను గ్రామపంచాయతీ సిబ్బంది లక్ష్మణ్ స్వరూప దేవకమ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరు..?

ఉద్యమకారుల్లో అధ్యక్ష పదవికి అర్హులే లేరా..?

ఇల్లందు, మార్చి 25 (యదార్థవాది) ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డికి ఉన్న అర్హతలు ఏంటి..? అని సొంత పార్టీ నాయకులు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. అయన గత మూడు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.అంతకు ముందు అయన ఏఐటీయూసీ యూనియన్ లో కీలక నేత.కరుడుగట్టిన కమ్యూనిస్తుకు పార్టీలో కీలక పదవి కట్టబెట్టడంపై ఉద్యమకారులు అసంతృప్తితో ఉన్నారు.పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జైలు జీవితం గడిపిన నాయకులను కాదని కరడు కట్టిన ఏఐటియుసి నాయకుడైన ఒక సింగరేణి కార్మికుడికి అధ్యక్ష పదవి కట్ట పెట్టడంపై సీనియర్ నాయకులు అగ్రహాంగా ఉన్నట్లు సమాచారం.గతంలో బిఆర్ఎస్ పార్టీని,సింగరేణిలో టీబీజీకేఎస్ యూనియన్ ను ఓడించడం కోసం పని చేసిన నేతకు పగ్గాలు ఇవ్వడం ఏంటి అని సొంత పార్టీ నేతలే చేర్చించుకుంటున్నారు. అధ్యక్ష పదవిపై ఆశలు పెట్టుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు నాయకత్వంపై ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది.కొందరు నాయకులు పార్టీని వీడెందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. పార్టీలు ఎంత కష్టపడినా గుర్తింపు లేదంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమకారులు కాని, పార్టీ సీనియర్ నాయకుల్లో కానీ అధ్యక్ష పదవికి అర్హులు లేరా అనే సందేహం వ్యక్తం అవుతుంది. ఏది ఏమైనా శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షుడిగా నియమించడంపై పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తుతుందని తెలుస్తుంది.

జగన్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత

విశాఖపట్నం, మార్చి 25 (యదార్థవాది) మహిళా రక్షణపై దృష్టి పెట్టిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. దెందులూరులో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్న ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయంగా మహిళలను ఆదుకోవాలనే ఉద్దేశంతో వారికి 50 శాతం నామినేటింగ్ పోస్టు ఇవ్వాలని చట్టం చేశారన్నారు. మహిళా భద్రత కోసం దిశా యాప్ తీసుకొచ్చామన్నారు.ఒకటే పాయింట్ 17 కోట్ల మంది మహిళల చేతుల్లో దిశా యాప్ ఉందని ఇప్పటివరకు 26వేల మంది మహిళలు సాయం పొందారని తెలిపారు. గడిచిన 45 నెలల్లో మహిళలకు పథకాల ద్వారా 2.25 లక్షల కోట్లు అందించా మన్నారు. ఇప్పటివరకు రెండు విడతల రూపాయలు 12, 7 5 9 28 కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. ప్రతి కుటుంబానికి 5 నుండి 10 లక్షలు ఆస్తి అప్పగించామని తమది మహిళా పక్షపాత ప్రభుత్వం అన్నారు. ప్రతి రూపాయి అక్కచెల్లెళ్లకు ఇవ్వాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని మహిళల సంక్షేమానికి తపన పడుతున్న ప్రభుత్వం దేశంలో లేదన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ ఆసరా పథకం మూడో విడత కింద రాష్ట్రంలో 78.94 లక్షల మంది పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో 6 4 1 9.89 కోట్లు మొత్తం సీఎం జగన్ జమ చేయడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

ఖాయంగా కొత్త వారికి సభ్యత్వం

- దేవాలయాలను పునర్ నిర్మిస్తాం
- త్రిశూలం గుర్తును గెలిపించండి
- వై.శంకర్ గౌడ్ ప్యానల్ విజ్ఞప్తి

బాగ్ అంబర్ పేట్, మార్చ్ 25 (యదార్థవాది) అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికల్లో త్రిశూలం గుర్తుకు సభ్యులు తమ అమూల్యమైన ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని వై.శంకర్ గౌడ్ ప్యానల్ అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.శనివారం అంబర్ పేట మహంకాళి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధ్యక్షుడి గా పోటీ చేస్తున్న వై.శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున గౌడ్ సంయుక్త కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్లు మాట్లాడారు. తమ ప్యానెల్ ను గెలిపిస్తే అంబర్ పేట పుర ప్రముఖులతో కమిటీ వేసి వారి సలహా మేరకు విధి విధానాలను రూపొందించి నూతన సభ్యత్వాన్ని చేపడతామని తెలిపారు. బుర్జు గల్లీలోని హనుమాన్ దేవాలయాన్ని, బొడ్రాయి, పోచమ్మ దేవాలయాలను పునర్ నిర్మిస్తామని వారు వెల్లడించారు. రాజకీయాలు, కులాలకు అతీతంగా అందర్నీ ఏకతాటిపై తీసుకొచ్చి ఆలయానికి పునర్ వైభవాన్ని తీసుకొని వస్తామని తెలిపారు. ఈసారి త్రిశూలం ప్యానెల్ నుంచి పోటీ చేసే అభ్యర్థులు వచ్చేసారి ఎన్నికల్లో కొత్త వారికి అవకాశం ఇస్తూ పోటీ చేయవద్దని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం జరుగుతున్న ఎన్నికల్లో త్రిశూలం గుర్తుకు ఓటు వేసి తమ ప్యానెల్ ను ఆశీర్వదించాలని వారు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.



రాజేంద్రనగర్, మార్చి 25 (యదార్థవాది) :బొట్టు బొట్టును ఒడిసిపట్టి భావితరాలకు నీటిని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ నీటి దినోత్సవ 2023 వారోత్సవాల సందర్భంగా నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి "బీదచేంజ్" అనే నినాదంతో హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా డీజీఎం మహేంద్ర నాయక్ మేనేజర్ స్ఫూర్తి రెడ్డి సొసైటీ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఎన్జీఓ ప్రధాన కార్యదర్శి కే.జ్యోతి బాయి బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కే.రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు సంగెం శ్రీకాంత్ యువ నాయకులు శ్రవణ్ దిలీప్ యాలాల కిరణ్ గంగాధర్ యాలాల శ్రీకాంత్ తదితరులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సేవ్ ద వాటర్ సేవ్ లైవ్స్ జలమే జనం జలమే ధనం జలమే బలం సుజలాం సుఫలాం అనే మార్మోగే నినాదాలతో సెక్రెటరీయట్ కాలనీ పరిసర ప్రాంతాలలో రాలీగా తిరిగి అందరిని చైతన్య పరచడం జరిగినదనీ రామకృష్ణారెడ్డి తెలిపారు.

ఖురేషినీ అభినందించిన జ్ఞానేశ్వర్

రాజేంద్రనగర్, మార్చి 25 (యదార్థవాది) మొహమ్మద్ ఫహీమ్ ఖురిషి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ ఇంఛార్జిగా నియమితులైన సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మొహమ్మద్ ఫహీమ్ ఖురిషినీ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముంగీ జైపాల్ రెడ్డి అశోక్ యాదవ్ కృష్ణ రెడ్డి డి.నవీన్ ఖలీద్ ధనంజయ్ శేఖర్ యాదవ్ తాజుద్దీన్ ఇస్మాయిల్ జితేందర్ ఓంప్రకాష్ రెడ్డి యదగిరి శ్రీనాథ్ రెడ్డి సంగారెడ్డి తదితర సన్మానించి వారిలో ఉన్నారు.

ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్

భీమిలి, మార్చి 25 (యదార్థవాది) : ఆనందపురం మండలం బోయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ పై విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృక్ష ఫౌండేషన్ స్థాపకులు కాకర సురేష్ కుమార్ మాట్లాడుతూ యువత చదువుపై దృష్టి పెట్టి రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణతో కష్టపడినప్పుడు మంచి విజయాలు సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సాయి రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర ప్రగడ వెంకటేశ్వరరావు స్కూల్ కమిటీ చైర్మన్ జామి రాణి సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

విశాఖపట్నం, మార్చి 25(యదార్థవాది) వర్గం సమన్వయకర్త ఆదారి ఆనంద్ కుమార్ నేతృత్వంలో ఆదారి తులసి రావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో 90వ వార్డులో లక్ష్మీ నగర్ శివాలయం వద్ద శనివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు 90 వ వార్డు అధ్యక్షులు చుక్కా ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నిర్వహించే వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఉచిత గుండె పరీక్షలు ఉచిత మందులు పంపిణీ అవసరమైన వారికి ఉచిత గుండె ఆపరేషన్లు చేయబడునని గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు తమ సమస్యలను చూపించుకొని పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషన్ పఖ్వాడా

పెబ్బేరు, మార్చి 25 (యదార్థవాది) రక్తహీనత,బరువు, పౌష్టికాహార లోపాలను నివారించి చిన్నారుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ చిన్నారుల తల్లులకు పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లులకు అనీమియా పరీక్షలు నిర్వహించారు.మిల్లెట్స్ చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవడం వలన రక్తహీనత రాకుండా ఉంటుందని తల్లులకు వైద్యులు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ,ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బాలేశ్వరమ్మ, అంగన్ వాడి కార్యకర్తలు భారతమ్మ, స్వర్ణలత, ప్రేమలత, వెంకటేశ్వరమ్మ, రాధ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి, మార్చి 25 (యదార్థవాది): కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనం పనులను శనివారం మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి పరిశీలించారు. అధికారులను ఉద్దేశించి రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా నూతనంగా నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. 81 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ నిధులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనం ను నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ మోహన్ ని ఆదేశించారు. అనంతరం స్మార్ట్ సిటీ ఆఫీస్ నందు స్మార్ట్ సిటీ అధికారులతో మేయర్, కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న ఇండోర్ స్టేడియం, ఆర్ట్ స్టూడియో మొదలగు వాటిని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మేయర్ తో పాటు స్మార్ట్ సిటీ యం.డి. అనుపమ అంజలి,యస్.ఈ. మోహన్, జిఎం చంద్రమౌళి, యం.ఈ.చంద్రశేఖర్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుంటూరు బాపనయ్య వర్ధంతి

పలమనేరు, మార్చి 25 (యదార్థవాది): అలుపెరుగని పోరాటయోధుడు గుంటూరు బాపనయ్య 45 వర్ధంతికార్యక్రమంలో నివాళులర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబులరాజు మాట్లాడుతూ దళిత సామాజిక కులంలో పుట్టిన బాపనయ్య తనచిన్ననాటి నుండి అగ్రవర్ణ కుల దురాహంకారులకు గురై అనేక కష్టాలతో తన విద్యాభ్యాసం సాగించడం జరిగిందన్నారు ఈ కష్టాలను అధిగమించాలంటే ఎర్రజెండా పార్టీ సరైనదని ఆ రోజున కమ్యూనిస్టులు సహకారంతో తను పుట్టి పెరిగిన నాగాయలంక గ్రామంలో కుల వివక్షకు వ్యతిరేకంగా గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మికులను వ్యవసాయ కార్మిక సంఘంలో చేర్పించి మాకినేని బసవ పున్నయ్య సుందరయ్య సహకారంతో గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగురవేసేరని యువత కమ్యూనిస్టు మార్గం వైపు పయనించడానికి ఆయన కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా బాపనయ్య చిత్రపటానికి పూలమాల అవిష్కరణ చేసి జోహార్లు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ వ్యవసాయ కార్మికసంగం పలమనేరు గంగవరం మండల కార్యదర్శులు పాకాల సుబ్రమణ్యం,గుర్రం సుబ్రమణ్యం సీఐటీయూ టౌన్ అధ్యక్షులు గిరిధర్ పాల్గొన్నారు.

ఎంవీఎస్ఆర్ కళాశాలలో.. ప్రపంచ జల దినోత్సవం

బాలాపూర్, మార్చి 25 (యదార్థవాది) ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాల లో మార్చి 23న నీటి వినియోగంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్జిఎస్.మూర్తి, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం.కామేశ్వరరావు, సదస్సు సమన్వయ కర్త డాక్టర్ సి.ఎస్.వి.సుబ్రమణ్య కుమార్, అధ్యాపక నిర్వాహకులు డాక్టర్ జి.శ్రీనివాస్ రావు, డాక్టర్ గీత, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ జి. పద్మజ, ఎ.సంజయ్ కుమార్, కె.రవి శేఖర్ మరియు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సమన్వయ కర్తలు ఎం రుచిత, కె గోపి కుమార్, వి వాసు, బి సాయి శ్రీవర్ధన్, ఎస్.తేజ శ్రీ,పి.సాయి కృష్ణ, ఇ.లావణ్య, డి నందిని ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నీటి సద్వినియోగ, దాని ఆవశ్యక్త అనే అంశాల పై చిత్రలేఖనం, నృత్య ప్రదర్శన, నాటికలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

అంగన్వాడీలో గర్భిణీలకు సీమంతం

గార్ల, మార్చి 25 (యదార్థవాది): గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం పట్ల దృష్టిసారించడం వలన పుట్టబోయే బిడ్డలు, తల్లులు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ భూక్యరాంబాయి ఎంపిటీసి బానోత్ మంజుల,సూపర్ వైజర్ బీరగాని గోపమ్మలు అన్నారు. గార్ల మండలంలోని పుల్లూరు సెక్టర్ పరిధిలో ఉన్న రాజు తండా గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్షాలలో భాగంగా శనివారం గర్భిణీ లకు సీమంతం,చిన్నారులకు అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ గోపమ్మ మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ లకు,బాలింతలకు, చిన్నారులకు పాలు,గుడ్లు,పిండి పదార్థాలతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు బరన్, పోలిక్ యాసిడ్, విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఆహార పదార్థాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్ వాడీటిచర్‌లు విజయ,జ్యోతి, వీరమ్మ, పంచాయతీ కార్యదర్శి జి.అనిల్,ఏఎన్‌యం.సునీత,గర్భిణీలు,బాలింతలుతదితరులు ఉన్నారు.

ఐయ్యారం లో ఉక్కు కర్మాగారం, ములుగులో గిరిజన యూనివర్సిటీ, ఖాజీపేట రైల్వే కోచ్‌ల నిర్మాణం హామిలను గంగలో కలిపారని విమర్శించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో ప్రతి పక్ష పార్టీ లపై బిజెపి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.కేంద్రం నుండి రాష్ట్రానికి ఏ నిధులు తెచ్చారో రాష్ట్ర బిజెపి నాయకులు ప్రజలను సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి పార్టీ ఆటలను కమ్యూనిస్టు పార్టీలు అడ్డుకుంటాయని స్పష్టం చేశారు. బిజెపి అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ ప్రజా పోరు యాత్ర సాగుతుందని చెప్పారు.ముందుగా పాదయాత్ర కు సిపిఐ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. డప్పులు, కోలాటాలతో పాదయాత్ర సాగింది.ఈ యాత్ర లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయసారది, రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,సిపిఐ కార్యవర్గ సభ్యులు కర్రె బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,నాయకులు శ్రావణ్, రమేష్, మాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు. యాత్రకు సిపిఎం శ్రేణులు సంఘిబావం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ కు తీవ్ర అన్యాయం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందుసూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఐ అధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పోరుయాత్ర గార్లకు చేరుకున్న సందర్భంగా సంఘిబావం తెలిపి మాట్లాడారు.బిజెపి ప్రభుత్వం నల్లధనం వెలికితీసి పేదల ఖాతాలో చేస్తామని నేటి వరకు దాని ఊసే లేదని ఎద్దేవా చేశారు. మతోన్మాదంతో దేశంలో పరిపాలన సాగించాలని చూస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న వేల మంది పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘిబావం తెలిపిన వారిలో జిల్లా,మండల నాయకులు భూక్య హరి,ఎ.రామకృష్ణ,ఆర్.శ్రీను, సాయి కోటయ్య, బి.రాజేష్ తదితరులు సంఘిబావం తెలిపి యాత్రలో పాల్గొన్నారు.

కందాళ తీరు మార్చు కోవాలని పోటు హెచ్చరిక

కమ్యూనిస్టులను విమర్శిస్తే మూల్యం చెల్లించక తప్పదు

ఖమ్మం, మార్చి 25 (యదార్థవాది) పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి తన తీరు మార్చుకోవాలని తన పదవి కాంక్ష కోసం పార్టీని సైతం తప్పుదారి పట్టిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆరోపించారు. పూటకొక మాట మాట్లాడే ఉపేందర్ రెడ్డికి కమ్యూనిస్టులను విమర్శించే అర్హత లేదన్నారు.కమ్యూనిస్టు పార్టీ ఓట్లతో గెలిచి కమ్యూనిస్టులకు ప్రజలు ఓట్లు వేసే రోజులు పోయాయని వ్యాఖ్యానించడం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన సామెతను గుర్తుకు తీసుకు వస్తుందన్నారు.కమ్యూనిస్టుల పట్ల ఆయన వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం ఇది మొదటిసారి కాదని గతంలో పలుమార్లు ఇదే వైఖరిని అవలంభించారని ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో బిజెపి ముప్పును గ్రహించి విశాల ప్రతిపాదికన లౌకిక శక్తులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలు ప్రయాణం చేయాలని భావిస్తున్నాయని ఇటువంటి. తరుణంలో మతోన్మాద వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి కందాళ వ్యాఖ్యలు విఘాతం కలిగిస్తున్నాయన్నారు.మునుగోడు ఫలితం తర్వాత రాష్ట్ర ప్రజల ఆలోచనలకు భిన్నంగా కందాళ వ్యాఖ్యనిస్తున్నారని ప్రసాద్ తెలిపారు.స్వార్థం కోసం, పదవుల కోసంపార్టీలుమార్చిన కందాళ కమ్యూనిస్టులను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.దేశంలో కమ్యూనిస్టుల అవసరాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తిస్తున్నారని కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడడం మూలంగానే దేశంలోమతోన్మాదశక్తులు పెచ్చరిల్లుతున్నాయని, ఆర్థిక దోపిడీ. జరుగుతుందన్న భావన ప్రస్తుతం నెలకొందన్నారు.కమ్యూనిస్టుల పోరాటాల గురించి, కమ్యూనిస్టుల శక్తిగురించి కాంట్రాక్టర్ కందాళ ఏమి తెలుసునని ప్రసాద్ ప్రశ్నించారు. ఇక ముందు కమ్యూనిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని ప్రసాద్ హెచ్చరించారు. ఇప్పటికైనా కమ్యూనిస్టులకుఓట్లువేయరన్నమాటలను ఉపసంహరించుకోవాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీపై బిజెపి కక్ష సాధింపు

ఏఐసీసీ సభ్యులు ఎం.రమేష్ మహారాజ్

తాండూరు, మార్చి 25 (యదార్థవాది) కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీకి పార్లమెంటు సమావేశానికి హాజరుకాకుండా ప్రకటించడం ఇది ఎంతవరకు సమంజసం అని బిజెపి ప్రభుత్వంపై ఏఐసీసీ సభ్యులు యం.రమేష్ మహారాజ్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి దేశంలో బలం పుంజుకుంటూ ఉంటే, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మింగుడు పడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాండూరు పట్టణ కేంద్రంలోని 7వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో ఏఐసీసీ సభ్యులు యం. రమేష్ మహారాజ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీకి ప్రజల్లో ఆదరణ కరువైందని వెల్లడించారు. దేశంలో, రాష్ట్రంలో రాజకీయంగా ప్రజలు మార్పు కోరుతున్నారని పేర్కొన్నారు. కావున అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వర్గ పోరుకే పరిమితమయ్యారని, దీంతో తాండూరు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని గుర్తు చేశారు. తాండూరు నియోజకవర్గంలో రాబోవు ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ధారాసింగ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, ఏడవ వార్డు కౌన్సిలర్ బాతుల మమత నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బాతుల మధుబాల భీమ్ శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తం చంద్, జనార్దన్ రెడ్డి, నర్సింలు సార్, నర్సిరెడ్డి, కలాల్ చంద్రశేఖర్ గౌడ్, బాతుల వెంకటేష్, సంఘం ముస్తఫా, మడపతి శివకుమార్, జగన్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మణుగూరులో మోడీ దిష్టిబొమ్మ దహనం

మణుగూరు, మార్చి 25 (యదార్థవాది) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరావు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో శనివారం మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది పూర్తిగా బిజెపి పిరికిపంద చర్య అని ఏఐసీసీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా ప్రతి పేద, మధ్యతరగతి,సామాన్యుడి కష్టనష్టాలను తెలుసుకొని మరో యాత్రకు సిద్ధమవుతున్న తరుణంలో బిజెపి ప్రభుత్వం అక్కస్సుతో కావాలని ఇలాంటి దారుణాలకు తెరలేపుతుందని ఎన్నికల్లో నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి దేశంలోని ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని గద్దెనెక్కిన మీరు ఇప్పటివరకు ఎంత మెరకు నల్లధనాన్ని విదేశాల నుంచి తిరిగి తెచ్చారు, ఎంతమంది నిరుపేదల ఎకౌంట్లో జమ చేశారు అని పార్లమెంట్లో ప్రశ్నిస్తూ మిమ్మల్ని మీ అవినీతినీ పార్లమెంట్ లో ఎండ గడుతున్నారని అనర్హత వేటు వేశారు అని ప్రజల కు అర్థం అవుతుంది రాహుల్ గాంధీ ఎప్పుడూ సత్యం, ధర్మం, వైపు ఉంటారని దేశం కోసం తండ్రిని, నానమ్మను, పోగొట్టుకున్న రాహుల్ గాంధీనీ నీచపు రాజకీయాలతో ఎన్ని కుట్రలు చేసిన భయపడే వ్యక్తి కాదని మా నాయకుడికి భారతదేశ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అండదండలు ఎప్పటికి ఉంటాయని మీ నీచపు రాజకీయాలకు త్వరలో చమర గీతం పాడుతారని తెలిసే ఇలాంటి కుయుక్తులకు పాల్పడుతున్నారని అర్థమవుతుంది మీ తప్పును తెలుసుకొని అనర్హత వేటు ను తొలగించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్మిక శాఖ అధ్యక్షురాలు వరలక్ష్మి, ఓబీసీ జిల్లా కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, ఓబిసి మండల అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కొమరం రామ్మూర్తి, మండల ఉపాధ్యక్షులు కలబోయినా మాధవరావు, మైనార్టీ మండల నాయకులు షేక్ లతీఫ్, మజిత్, లాలు, యువజన నాయకులు మల్లేష్, భరత్, సందీప్, నాగరాజు, గుండాల శివ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలకు గురైన సప్లై కాలువ

తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన: వివిధ గ్రామాల ప్రజలు

పలమనేరు, మార్చి 25 (యదార్థవాది) పలమనేరు రూరల్ మండలం రంగి నాయన పల్లికి చెందిన వ్యక్తి సప్లై కాలువను ఆక్రమించుకుంటున్నాడని మూడు గ్రామాలకు చెందిన ప్రజలు మండల తహసిల్దార్ కుప్పు స్వామికి శనివారంవినతి పత్రం అందజేశారు.వివరాల్లోకెళితే మొరం,నక్కపల్లిగ్రామాల చెరువుల ద్వారా తప్పనపల్లి వద్ద నిర్మించిన చెక్ డాం వద్దకు నీరు చేరుకుంటుందని,ఈ నీరు రంగినాయన పల్లి, రామాపురం, చిన్న పేట కురపల్లి, గ్రామాలకు చెందినరైతుల పొలాలుసుమారు150 ఎకరాల భూములకు ఆ చెరువుల నుంచి నీరు అందించే సప్లై కాలువ ఉన్నదని ప్రస్తుతం రంగ నాయన పల్లికి చెందిన నరసింహులు నాయుడు కుమారుడు దేవరాజుల నాయుడు ఆయన కుటుంబ సభ్యులు సప్లై కాలువను ఆక్రమించి వారి వ్యవసాయ భూములకు దారి చేసే ప్రయత్నం చేస్తున్నారనితాసిల్దారుకు తెలిపారు. దీంతో సప్లై కాలువపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నసుమారు 15 ఎకరాల వ్యవసాయ భూములకు నీటి సమస్య ఏర్పడుతుందని అన్నారు. దీనిపై స్పందించి సప్లై కాలువ ఆక్రమణ తొలగించి వంట పొలాలకు మీరందరూ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలోవెంకటాచలపతి నాయుడు,వినయ్ కుమార్, కవీంద్ర నాయుడు,దిలీప్ ప్రసాద్,ఎస్పీ నాయుడు,లోకనాథ నాయుడు, చంగల్ రాయనాయుడు, బైసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న అరెస్టుకు నిరసన

దేవరపుల, మార్చి 25 (యదార్థవాది) దేవరపుల మండల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్ట్ కు నిరసనగా 'తీన్మార్ మల్లన్న టీం 7200 దేవరపుల మండల అధ్యక్షుడు చింతనిఖిల్' అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నపై తెలంగాణ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టారని, ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా కూడా మల్లన్న ఎవరికి తలవంచడని మల్లన్న ప్రజల కోసం ప్రశ్నిస్తున్నాడని తీన్మార్ మల్లన్నను బేసరత్తుగా విడుదల చేసి జర్నలిస్టుల హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత గణేష్, వినయ్, నితిన్,కార్తిక్,సిద్దు,రాజు,తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

చిలకలూరిపేట, మార్చి 25 (యదార్థవాది) మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామములో రెండు రోజులు క్రితం గోరంట్ల వెంకట్రావు పొలములో గొర్రెలు కాపలాకి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించారు. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజి ఎంపిపి కంజుల వీరారెడ్డి 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు గొంటు శ్రీనివాస రెడ్డి,కొక్కిరి చిట్టిబాబు, పొతవరం సర్పంచ్ భాష,షేక్ అబ్దుల్ రవూఫ్,రాష్ట్ర బిసిసంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా గోపి, గంట హరికృష్ణ, నాదెండ్ల వెంకట్రావు అనిల్ ఉన్నారు.

కొడవటూరు పంచాయితీకి పురస్కారం

బచ్చన్నపేట, మార్చి 25 (యదార్థవాది) జిల్లా స్థాయి, జాతతీయ పంచాయితీ పురస్కారాలలో భాగంగా ఈరోజు జనగామ జిల్లా కలెక్టరేట్లో గౌరవ కలెక్టర్, ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డిగారి, ఎమ్మెల్యే రాజయ్య గారి, జడ్పీ చైర్మన్ పాగాలా సంపత్ రెడ్డి సమక్షంలో పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గౌరవ ఎర్రబెల్లి ధయాకర్ రావు చేతుల మీదుగ కొడవటూరు గ్రామ పంచాయితీకి 9 విభాగాలలో 2 విభాగాలకు స్వయం సమృద్ధి మౌలిక సధుపాయలు, సుపరిపాలన పంచాయితీగా జిల్లా స్థాయిలో ప్రథమ పురస్కారం అందుకుంది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి, రైతు సమన్వయ సమితి సమన్వయకర్త రమణారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఎంపిపి నాగ జ్యోతికి, ఉపసర్పంచ్ కి, ఎంపిటిసికి, వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలకి, పెద్దలకి, ప్రజాప్రతినిధులకి, ప్రభుత్వ అధికారులకీ, యువతకి, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్థాయి సంఘం సభ్యులు, అంగన్‌వాడీ, ఆరోగ్యం, విద్య, విద్యుత్, వ్యవసాయ, ఇతర ప్రభుత్వా శాఖలు, గ్రామ పంచాయతీ సిబ్బందికి, అందరికి ధాన్యవాదాలు తెలిపారు.

సింగరాజు పల్లికి అవార్డుల పంట

దేవరుపుల, మార్చి 25 (యదార్థవాది) జనగామ జిల్లా ఏప్రిల్ 24 జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ 9 వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులు అందజేశారు. జనగామ జిల్లాలోని 36 గ్రామ పంచాయతీలకు అవార్డులను రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందజేశారు 36 గ్రామ పంచాయతీలకు ఈ అవార్డు అందజేయడం జరిగింది ఇందులో భాగంగా సింగరాజు పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ కార్యదర్శి గురిగె సంపత్ కుమార్ లకు ఈ అవార్డు అందజేసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీల పనితీరును మెరుగు పరచడానికి వారిని ప్రోత్సహించడానికి ఈ అవార్డులు అందజేస్తున్నాం సర్పంచుల మధ్య పోటీ తత్వం పెరిగి మరింత అభివృద్ధి జరగాలనేదే సంకల్పం అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఒకప్పుడు అపరిశుభ్రత పరిసరాలతో సౌకర్యాలు లేకుండా ఉన్న గ్రామపంచాయతీలు నేడు పచ్చదనం పరిశుభ్రతతో కలకల్లాడుతున్నాయి అన్నారు ప్రతి పల్లె మౌలిక వసతులు సమకూర్చుకొని ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. జాతీయస్థాయి అవార్డులకు ఎంపికి స్థాయికి చేరుకోవడం సీఎం కేసీఆర్ పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు. అనంతరం జనగామ జిల్లాలోని 36 ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డి ఆర్ డి ఓ రామిరెడ్డి, జెడ్పి సీఈవో జిల్లా పంచాయతీ అధికారి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన సర్పంచులు కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టలేడా!

కేబుల్ చోరీ ఏ సెక్యూరిటీ తెమెదాలో రికార్డు అవ్వలేదా?
కేబుల్ చోరీలో సెక్యూరిటీ డిపార్ట్ మెంట్ పాత్ర ఉందా?
అమాయకులను బలి చేసి దిశగా ప్రయత్నాలా?

ఇల్లందు,మార్చి 25(యదార్థవాది) సింగరేణి ఇల్లందు ఏరియా స్టోర్ లో ఇటీవల జరిగిన పిపిని కేబుల్ చోరీలో సింగరేణి సెక్యూరిటీ డిపార్ట్ మెంట్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది అనే ఆరోపణలు పిపిస్తున్నాయి.ఒకవ్యక్తి వేల మంది కార్మికులతో కలకలలాడిన ఇల్లందు ఏరియా ఇప్పుడు సింగరేణిలో ఉన్న 11 ఏరియాలో చిన్న ఏరియాగా ఉంది.ఇంత చిన్న ఏరియాలో సింగరేణి అధులను కొందరు ఇంటి దొంగలు యత్నంగా దొంగతనం అధులు కూడబెట్టు కుంటున్నారు అనే మివర్లలు ఉన్నాయి.అందులో మచ్చుకు కొన్ని ఘటనలు గత నెలలో స్టోర్ లో జరిగిన పిపిని కేబుల్ చోరీ,21ఇంక్లైన్ మూతపడినప్పుడు ఓపెన్ పని చేసే కార్మికుడిపై దివ్యాభిషేక్ పై 21 ఇంక్లైన్ కు బదిలీ చేయించుకుని అతని ద్వారా ఓ అధికారి వాటర్ మోటర్ లు తరలించరం జరిగిందని కార్మికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక లోపాలు సెక్యూరిటీ డిపార్ట్ మెంట్ లో ఉన్నాయిసింగరేణి అధులు కాపాడలు కోసం ఏర్పాటు చేసిన సెక్యూరిటీ గార్డులుసీసీ కెమెరాలు..సింగరేణి సెక్యూరిటీ సైపర్ టీంలు,సెక్యూరిటీ ఆఫీసర్తో రౌండింగ్ లు ఇంత పహ్వర్ణనని చేస్తుంటే భారీ మొత్తంలో సుమారు రూ.80 లక్షల విలువ చేసే కేబుల్ చోరీ జరిగితే ఎవరు కనిపెట్ట లేకపోయారా...? లేక తెలిసినా మామ్యుళ్ళు తీసుకొని మౌనంగా ఉన్నారా..? అనే అనుమానాలు కార్మికుల్లో వ్యక్తం అవుతున్నాయి.కేబుల్ చోరీ జరిగి దాదాపు నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు సంబంధిత అధికారిపై ఎందుకు చర్యలు తీసుకునరం లేదు అని పలువురు కార్మికుల ప్రశ్నిస్తున్నారు.కోటి అధికారిని కాపాడేందుకు మిగతా అధికారులు మిత్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.ఆ అధికారిని కాపాడేందుకు క్రింది స్థాయి ఉద్యోగులను బలి చేయాలని చూస్తున్నట్లు కార్మికుల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అలా జరిగి కార్మికులను బలి చేయాలని చూస్తే సహించేది లేదని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. సుమారు రెండు వేల క్వింటాల కేబుల్ ఎత్తుకెళ్లడం గజదొంగల వాళ్లకుండా కాదు... కాని ఓ అధికారి వల్ల అవ్వకుండి అని ఎవరు ఊహించి ఉండరు అని కార్మికులు హేళనగా మాట్లాడుకుంటున్నారు. నిరుపేదలు ఒక కట్ట ముక్కోట్లాగ పెళ్ళో తీసుకెళ్తే ఇబ్బందులకు గురి చేసే సెక్యూరిటీ అధికారులు,గార్డులు ఇలాంటి దొంగల విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదు అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

పారిశుధ్య కార్మికులే దేవుళ్ళు :నరసయ్య

నరసింహుల పేట మార్చి 25(యదార్థవాది) పారిశుధ్య కార్మికులు దేవుళ్ళతో సమానమని సర్పంచ్ బోడపట్ల నర్సయ్య అన్నారు.మహాబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో స్పెషల్ సర్వేక్షన్ కార్యక్రమాన్ని అధికారులు పర్యాటన చేశారు.ఈ సందర్భంగా పంచాయితీ పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రతి సంవత్సరం ఈ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించి పారిశుధ్య కార్మికులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే దానికి కారణం సిబ్బందని ఉదయం లేచిన దగ్గరినుండి గ్రామాన్ని సీట్ గా ఉంచడంలో సిబ్బంది పాత్ర ఎమోగమైనదని చెప్పారు. గ్రామానికి ఉత్తమ పంచాయితీ అవార్డు రావడానికి పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది అహర్నిశలు శ్రమించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీ సోయబాల్ పంచాయతీ కార్యదర్శులు వినోద్ సాయి రెడ్డి, శోభ మౌనిక, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ ఉప సర్పంచ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ కానిస్టేబుల్ కు ఉత్కృష్ట అవార్డు

ఉప్పల్, మార్చి 25 (యదార్థవాది) విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ జి. నర సింహ కు 2022 సంవత్సరంకు గాను ఉత్కృష్ట (బెస్ట్ ఆఫ్ ది బెస్ట్) అవార్డు లభించింది. జి నరసింహ నంబర్ (హెడ్. ని 2755) 20 ఏళ్ల సర్వీసులో ఎక్ట్ లెంట్ గా మంచి పేరుంది. ప్రతి సంవత్సరం ఈ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తోంది. అందులో భాగంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ జి నరసింహకు ఈ అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డు కానిస్టేబుల్ జి నరసింహకు రావడం పట్ల మల్కాజ్గిరి ఏసీపి నరేష్ రెడ్డి ఉప్పల్ సిఐ ఆర్. గోవింద్ రెడ్డి, స్టేషన్ ఎస్సైలు పలువురు సిబ్బంది అభినందించారు.

ఉప్పల్ శిల్పారామంలో నాట్య ప్రదర్శనలు

ఉప్పల్, మార్చి 25 (యదార్థవాది)ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అరుణాచలేశ్వర అకాడమీ శిష్యులు కళాంజలి మ్యూజిక్ అండ్ డాన్స్ ఫ్రెస్ ని నిర్వహించరం జరిగింది. భాగ్యలతా శిష్య బృందం కల్లాపుకత్తి గాత్ర కచేరీలో " మహాగణపతి, రాపదాసు కీర్తనలు, అన్నమాచార్య కీర్తనలు, గరుదగమన మొదల్లైన కీర్తనలు ఆలపించారు. భరతనాట్య ప్రదర్శనలు భానుశాజ్ శిష్య బృందం పుష్పాంజలి, గణేశ స్తుతి, అలరిపు, శివ స్తుతి, థో శంభో, నటేశ కౌశికం, కథక్ లో రవీంద్ర రాజు శిష్య బృందం సరస్వతి వందన, తీర్తాలీ, తరుణ, కూచిపూడి నృత్యం గరుపు చేతంత నక్క నృసింహ శాస్త్రి శిష్య బృందం దశావతారాలు, కామాక్షి స్తుతి, తాండవ నృత్య కారి మొదల్లైన అంశాలను ప్రదర్శించారు.

కొప్పునూర్ పంచాయతీకి అవార్డులు

చిన్నంబావి మార్చి 25 (యదార్థవాది) చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామ పంచాయితీ ఉమిన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగం కింద జిల్లా స్థాయిలో దీన దయాళ్ ఉపాధ్యాయ పంచాయితీ స్టేట్ ఎవార్డ్ ప్రధాన్యం కింద అవార్డ్ రావడం జరిగిందని కొప్పునూర్ గ్రామ సర్పంచ్ నంది కొనల్ల తెలిపారు వనపర్తి జిల్లా కింద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,జెడ్పి ర్మైన్ లోక్ నాథ్ రెడ్డి,డీపీవో నరసింహ్ ను సర్పంచ్ కొనల్ల సుపంచాయితీ కార్యదర్శి రమేష్ ను సన్మానించి అవార్డ్ అందచేసారు.గా మానికి జిల్లా స్థాయిలో అవార్డ్ రావడం పట్ల గ్రామ ఇ. సర్పంచ్ ఆనంద్ యాదవ్,వార్డు మెంబెర్లు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

రాములోరి కళ్యాణానికి పట్టు వస్త్రాలను నేస్తున్న పద్మశాలీలు

అంబర్ పేట, మార్చి 25 (యదార్థవాది) శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఈ నెల 30న తేదీన చిన్నాపెద్ద నగర్ లో నిర్వహించనున్న సీతారాముల వారి కళ్యాణోత్సవానికి గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం, అంబర్ పేట్ నియోజకవర్గం పద్మశాలి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో చేనేత పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నారు. ఇందుకు గాను సుయింగా మగ్గంపై నేసిన చేనేత పట్టు వస్త్రాలను తయారు చేయిస్తున్నారు. అంబర్ పేట్ మున్సిపల్ మైదానంలో శనివారం మగ్గం పార్కాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ లి పద్మ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. శ్రీరామనమమి పరకు పట్టు వస్త్రాలను నేసి కళ్యాణ ఉత్సవంలో సీతారాములు వారికి శభ్దిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుధర్ రావు పద్మశాలి ప్రతినిధులు చర్లాల కృష్ణ దిక్ష చేపడారు, కర్రెపల్లి రాజు, కె. గట్టయ్య, జి. సత్యయ్య, దామోదర్, పాసికంటి నాగమణి, ఎలగంధల అంజయ్య మామిడాల రాజు మర్రం అమర్, మనం రమణ, నేత కార్మికుడు వెంకటేష్ బిజెపి నాయకులు మూల లవీందర్ గౌడ్, దామోదర్ నాయుడు రంగారావు, తిరుపతి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రణాళిక

ఎమ్మెల్యే రెడ్డానాయక్

మహబూబాబాద్ మార్చి 25(యదార్థవాది) బల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీ అభివృద్ధి చేపట్టాలని అంధుకు తగినట్లుగా పక్క ప్రణాళిక రొందించాలని జిల్లా కలక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం మరిపెడ మున్సిపల్ పరిధిలోని అడిటోరియంలో దొర్కకల్ మరిపెడ మున్సిపాలిటీల ప్రణాళికపై దొర్కకల్ శాసనసభ్యులు డి ఎస్ రెడ్యా నాయక్ అధ్యర్యంలో సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ కేటాయించిఎలకు తగ్గట్లుగా ఖర్చు పెట్టేయకు పనుల రూపకల్పన జరగాలని అన్నారు. నిధుల సమీకరించు కోవడమే కాదని పనులను పూర్తి చేయించుకునే ఆసక్తి కూడా అదే రీతిలో ఉండాలన్నారు. దొర్కకల్ మరిపెడ మున్సిపాలిటీలకు కేటాయించిన కోట్ల రూపాయలను ప్రజల అవసరాలను గుర్తించి సీసీ రోడ్లు , డ్రైన్స్ లకు మొదటి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అదే విధంగా భవిష్యత్తులో రోడ్ల విస్తరణ అవసరమని ఎక్కువైతే ఖాలాపైన రోడ్డు ఉంటాయి అ రోడ్లను అధివృద్ధి పరచుకోవాలిన అవసరం ఉందన్నారు. మున్సిపాలిటీ సమావేశాలకు కార్యాలయం అవసరం తప్పనిసరిగా ఉంటుందని అందులో కౌన్సిలర్ లకు మీటింగ్ హాలు కూడా నిర్మించు కోవాలన్నారు. మార్కెట్ ఇండోర్ స్టేడియం నిర్మించుకోగా దోకాళ్ల కోసం కోట్ల రూపాయలు కేటాయించి చేసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్ ప్రణాళికలు కూడా అవసరమని లోటేట్టు ప్రాంతాలు అలయరం కాకుండా భూగర్భ విశాలమైన డ్రైనేజ్ అవసరమని అందుకు ముందుగా తక్కువ ఖర్చుతో ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వారంలోగా ప్రతిపాద నలు అందజేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దొర్కకల్ శాసనసభ్యులు రెడ్యానాయక్ మాట్లాడుతూ... మున్సిపాలిటీల అభివృద్ధి సీసీ రోడ్స్, డ్రైన్స్ త్రాగునీరు విద్యుత్ వంటి సౌకర్యాలకు నిధులు ఖర్చు చేయవలసిన అవసరం ఉందన్నారు. గతంలో ఇల్లు లేని వాడు కరెంటు వైర్ పెద్దవి నిర్మించలేవడం వలన ప్రైవేట్ మార్కెటలోనే అవసరం ఉందన్నారు.

దొర్కకల్ చెరువు విస్తరణకు చర్యలు తీసుకోవాలని బండ్ నిర్మాణం చేపట్టాలని ట్రైబింగ్ ఏర్పాటు చేయాలని సంచరేకరణ పనులు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 58, 59ల క్రింద పట్టాల పంపిణీ చేపట్టగా 58 జీవో క్రింద 49 పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 59 జీవో క్రింద 48 పట్టాలు ఫరి చేయగా అందులో 8 పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉంచి ఒక పట్టాను సభలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్పన్ గుడిపూడి నవీన్ రావు మున్సిపల్ చైర్పన్ల మరిపెడ దొర్కకల్ సింధూర వీరన్న మున్సిపల్ కమిషనర్లు రాజు ప్రీనాస్ మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఎఫ్ లో వేతన ఒప్పందం 75 వేలకు చేస్తాం

కేపీస్ జికేఎస్ అభ్యర్థిని బలపర్చండి
60 సంవత్సరాల రిటైర్మెంట్ ఏజ్ కల్పిస్తాం
కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి మార్చి 25 (యదార్థవాది) కార్మిక శ్రమ దోపిడీని అరికట్టడం కోసం కార్మిక సంఘాలు పోరాటం చేస్తాయని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఎంఆర్ఎఫ్ పరిశ్రమ స్థాపించి 22 ఏండ్లు గడిచిన రూజు మన్నాలు లాభాలు గడించిన కార్మికుల బతుకుల్లో వెలుగులు నింపలేదని అన్నారు. శనివారం ఎం ఆర్ ఎఫ్ పరిశ్రమ కేపీ ఎస్ కే ఎస్ అధ్యర్యంలో కార్మిక నిధుల గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం కొత్త గొల్ల శేఖర్ పోరాడుతూనే అన్నారు పలి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఎం ఆర్ ఎఫ్ మేడల వచ్చే పని మూపై ఉంచాలని ప్రతి కార్మికుని 75 వేల ఒప్పందం లక్ష వరకు వేతన బెగువట్ట ఉట్టయిని తెలిపారు. అనంతరం బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు అర్ ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి మనిషి గమ్యం వరకు చేర్చువారు ఎం ఆర్ ఎఫ్ కార్మికులని తెలిపారు. నేడు రాష్ట్రంలో నీళ్ళు నిధులు నియామకాలు లేవని పబ్లిక్ సర్వెంట్ తొలిదశ ఉద్యమం జరిగిందని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గొకరి నరసిమ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన నమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్యే ఎల్ రమణ ఎంపి రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నార్సింగి మున్సిపల్ ర్మైన్ లోక్ నాథ్ రెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమిష్టి కృషితోనే లక్ష వరకు వేతన ఒప్పందం 75 వేలకు చేస్తామని బరోసా ఇచ్చారు.అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇచ్చారని ఆ సంఘాలు మేనేజ్మెంట్ తొత్తులుగా వ్యవహరి స్త కార్మికులకు నష్ట పరుస్తున్న రని అన్నారు. మాసోపా గ్రూపులతో సి ఐ టీ యూ జత కట్టడం దురదృష్ట కారం అన్నారు. చార్టర్ ప్రకారం కమిషన్ అమ్ముకొంది బిఆర్ఎస్ ప్రభుత్వమని పేర్కొన్నారు.12 వందల కోట్ల టర్నోవర్ పరిశ్రమలో కార్మికుల బతుకులు ఆగం ఆగం ఉన్నాయని అన్నారు. దొరల గడిల తెలంగాణ బండీగా ఉట్టాయని తెలిపారు. అనంతరం కేపీఎస్ వి కే ఎస్ బలపరిచిన కార్మిక సంఘం అధ్యక్షుడు శేఖర్ మట్టాడుతూ 2002 నుంచి 2023 వరకు కార్మికుల కోసం కృషి చేస్తున్న యూనియన్ కేపీఎస్ అన్నారు. 75 వేల వేతన ఒప్పందం 60 రోజుల్లో కల్పిస్తామని తెలిపారు. గ్రాట్యూటి ఏడు లక్షలు కల్పిస్తామని,ఏండ్లకు మేరకల పాలసీ తెస్తామన్నారు. సీఐటియూ కార్మికుల పొట్ట కొట్టే యూనియన్ గా తయారు కావడం విచారకరమని అన్నారు. జీరో ప్రొడక్షన్ విధానం అమలు చేస్తామని అన్నారు. బి గ్రేడ్ విధానం నస్తి పలుకు తమని అన్నారు. 160 రోజుల వేతన ఒప్పంద అమలు చేస్తామని తెలిపారు.60 సంవత్సరాలు రిటైర్మెంట్ కార్మికులకు కల్పిస్తామని తెలిపారు. మిడ్ 7.5 నుంచి 10 పాయింట్ల వరకు చేస్తామని అన్నారు. సీనియర్ కార్మికుల పిల్లలకు ఉట్యోగాలు కల్పించుకుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రభాకర్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి : ఎమ్మెల్యే

మంత్రిగా ప్రకాష్ గౌడ్ ను చూడాలని ఉంది : ఎంపి రంజిత్ రెడ్డి

రాజేంద్రనగర్ మార్చి 25 (యదార్థవాది) రాజేంద్రనగర్ గడ్డపై మళ్ళీ బిఆర్ఎస్ జెండాను ఎగరవేసేందుకు పార్టీ నేతలంతా సైనికుల పని చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ గండిపేట్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం బండ్లగూడ మున్సిపల్ లోని జి.ఆర్.కె గార్డెన్స్ లో మేయర్ మహేందర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గొకరి నరసిమ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్యే ఎల్ రమణ ఎంపి రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నార్సింగి మున్సిపల్ ర్మైన్ రేఖ వైస్ ర్మైన్ వెంకటేష్ యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల సమిష్టి కృషితోనే టీఆర్ఎస్ పార్టీ ఈ స్థాయిలో వృద్ధి చెందిందని కాబట్టి కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఏ విధమైన భరోసా అందుంగా ఉంటుందని చేశాంలో మరే రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల కోసం పార్టీ తరపున సంక్షేమ కార్యక్రమాలని నిర్వహించడం ఒక్క టీఆర్ఎస్ కు మాత్రమే సాధ్యమని కార్యకర్తలందరిని సీఎం కేసీఆర్ కుటుంబంలో పెద్దకొని చూసుకుంటున్నారని అన్నారు. మన పార్టీ కార్యకర్తలకు ఆపద సమయాల్లో తోడుగా ఉండాలనే మంచి ఆలోచనతో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా భీమా సదుపాయాన్ని కల్పించిన ఘనత కేవలం టీఆర్ఎస్ పార్టీ దే అన్నారు. దేశ రాజకీయాలను టీఆర్ఎస్ పార్టీ ప్రభావితం చేయడం తథ్యమని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పథకాలు కార్యక్రమాలు పరోక్షంగా ప్రభావం చూపిస్తున్నా యన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమాలు పథకాలను కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలు సూర్తిగా తీసుకుని ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విషయం మీకు తెలిసిందే అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మన దేస్తున్న సీఎం కేసిఆర్ను ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్న బాధ్యత మన అందరిదని ఇది ఎన్నికల యేడు మనందరం కష్టపడి మళ్ళీ మన పార్టీని బలోపేతం చేయాలని రాబోయే ఎన్నికల్లో విజయ దుందుభి మోగిద్దాం అన్నారు.రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మళ్ళీ గెలిపించి మంత్రి పదవిలో చూడాలన్నది తన అశ అని ఎంపీ రంజిత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ్ బండ్లగూడ మేయర్ మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపల్ ర్మైన్ రేఖయాదగిరి బీజేపీఎస్ కార్పొరేటర్లు నార్సింగి మంచిరేవుల మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చెత్త ఆటోలను కేటాయించాలి : ఆటో డ్రైవర్లు

ఒక్కో ఆటోకు మూడు లక్షల లంచం ఒప్పందం : కార్మికుల ఆరోపణ

రాజేంద్రనగర్ మార్చి 25(యదార్థవాది) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎంతో కాలంగా చెత్త ఆటోలను నడుపుతున్న తమని కాదని నూకనంగా మంజూరైన ఎలక్ట్రిక్ (విద్యుత్)ఆటోలను ఇతరులకు ఇవ్వడంతో తమ జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందనీ ఆటో డ్రైవర్లు శనివారం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలసి వినిపిపత్రం నమర్పించారు.ఈమేరకు తమకు ఆటోలు అందజేయాలని కోరుతు వరతామని ఎమ్మెల్యేకు మెరపెట్టుకున్నారు.ఎలాగైనా చెత్త తరలింపు ఆటోలు తమకు కేటాయించేల చూడాలని వినిపిపత్ర రూపంలో తమ సమస్యలను మొరపెట్టుకున్నారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కమిషనర్ వేణుగోపాల్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు.ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోకుండా ఆటోలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీని ఇచ్చారు. చెత్త ఆటోలను ఇతరులకు కేటాయించి ఒక్కో ఆటో కార్మికుని వద్ద మూడుగా లక్ష రూపాయలను తీసుకున్నారని తరువాత రెండు లక్షల రూపాయలను ముట్ట జెప్పాలని కార్పొరేషన్ అధికారులు పాలకులు భారీ ధీల్ కుదుర్చుకున్నారని చెత్త తరలింపే కార్మికులు ఆరోపిస్తున్నారు.

ఎన్ఆర్ అంజిరెడ్డికి డాక్టరేట్ అవార్డు

రామచంద్రపురం,మార్చి 25(యదార్థవాది) రామచంద్రాపురం ఎన్ఆర్ ట్రస్టు ర్మైన్, ప్రముఖ సంఘ సేవకుడు అంజిరెడ్డికి వీఐఎట్ వేలూర్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ చెన్నయ్ వారు డాక్టరేట్ అవార్డు ను అందజేశారు.ఈ సందర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ 2004ల సంవత్సరంలో ఎన్ ఆర్ ట్రస్టీ సంస్థను స్థాపించి సంగారెడ్డి జిల్లాలోని విద్యాభివృద్ధిలాల, సామాజిక సేవలో అనేక కార్యక్రమాలను చేపడుతు అందులో ముఖ్యంగా మహిళాభివృద్ధిలో అన్ని గవర్నమెంట్ స్కూల్ లలో ప్రతి సంవత్సరం నోట్ పుస్తకాలు సుమారుగా ఐదు వేల మందికి అందించడం జరుగుతుందని అదేవిధంగా జిల్లాలోని ప్రతి ఇంటికి ఉచిత మినరల్ వాటర్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అని అన్నారు.అదేవిధంగా పటాన్ చెరు మైత్రి క్లబ్ నిర్వహించే బొర్రమెంటుకు సహకారం లాంటి సేవా కార్యక్రమాలను గుర్తించి ఏషియా వేలిస్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు అవార్డు ప్రధానం చేయడం అనందంగా ఉందని వారికి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.